

వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 7, డిసెంబర్ 2022 16 పేజీలు


## కార్యాలయాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



2లో...

ఆందోళనలో మామిడి రైతులు

ఫలసాగర్ పథకాన్ని పునరుద్ధరించా లంటున్న రైతులు



# పూతకు నోచని.. మామిడి

**వరగంగల్ ,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో మామిడి తోటల రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండ్ల తోటలు సాగు చేయగా పలు రకాల కారణాలతో దిగుబడి తగ్గి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నిరంతరం శ్రమించి మామిడి తోటలు సాగు చేస్తే తీరా కోసే సమయానికి ఈదురు గాలులు రావడం, మామిడి కాయలు నేలరాలడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఈ క్రమంలో రైతులు మామిడి తోటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. పండ్ల తోటల సాగు లాభసాటిగా లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.

నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత రావాల్సి ఉండగా ఇంత వరకు పూత రాలేదు. అదునులో పూత వస్తే మామిడి దిగుబడి ఆశాజనకంగా ఉండి ఆశించిన ధర పలుకుతుంది. లేని పక్షంలో ధర తగ్గి నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే సకాలంలో మామిడి దిగుబడి వస్తుంది. టన్ను మామిడి ధర రూ. 70 వేల వరకు పలుకుతుంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే టన్ను మామిడి కాయల ధర రూ. 20 వేల నుండి 30 వేల వరకు పడిపోతుందని దీంతో అప్పులపాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. పరిస్థితులన్నీ అనుకూలిస్తే మామిడి పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడి రైతులు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నారు. తిరిగి కోలుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ఎకరానికి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టి మామిడి తోటలు సాగు చేస్తే పలు సందర్భాల్లో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోతుంది. జిల్లా కేంద్రంలో మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో మామాడి తోటల రైతులు మధ్య దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ నేపధ్యంలో తక్కువ ధరలకు మామిడి కాయలను అమ్మి దళారుల చేతుల్లో రైతులు

2 లో..



భారతరత్న అంబేద్కర్ జీవితం

# అందరికీ ఆదర్శం

- అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం
- వర్ధంతి వేడుకల్లో మంత్రి సత్యవతి రాథోడ్

**ప్రతినిధి, ప్రభాతవార్త, డిసెంబర్ 06, మహబూబాబాద్:** దేశంలోనే దళిత, బహుజనుల ఆరాధ్యదైవం, వైతాళికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. 2లో...

## దృష్టి లోపాలను సవరించేందుకే కంటివెలుగు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** దృష్టి లోపాలను సవరించేందుకు కంటివెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు.



- తాడ్వాయిలో రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడూ ?
- పట్టించుకోని అధికారులు .. నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్లు
- ఇరుకు రోడ్డుతో ప్రయాణికులకు ఎన్నో అవస్థలు
- ప్రజల ఆశలు ఆవిరి చేస్తున్న వైనం

# రూ.12 కోట్ల నిధులు నిర్లక్ష్యం పనులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీలోని రోడ్లను విస్తరణ చేయాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కోట్లది రూపాయలను మంజూరు చేసింది. కానీ అధికారులు పట్టింపు లేని తనం నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్లు వ్యవహరించడంతో పనులు చేపట్టడం లేదు. తాడ్వాయిలో రోడ్డు విస్తరణకు గాను రూ.12కోట్లను మంజూరు చేశారు. కానీ పనులు మాత్రం నిర్లక్ష్యం నీడలో కాలయాపన చేస్తున్నారు.

వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల

# జాగ్రత్తలు వహించాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్

16వ పేజీలో...



# ఆందోళనలో మామిడి తోటల రైతులు

మొదటి పేజీ తరువాయి...

మోసపోతున్నారు. ఇదిలా ఉండగా విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో వాతావరణాన్ని, ఉష్ణోగ్రతలను కొలిచేందుకు మీటర్లను ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపం కారణంగా సదరు మీటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో నష్టం వాటిల్లుతుందని, మామిడి తోటల రైతులు అంటున్నారు. ఈ మీటర్లు పనిచేస్తే ఉష్ణోగ్రతలు, తేమ శాతం, వాతావరణాన్ని కొలిచే అవకాశం ఉంటుంది. ఫలితంగా రైతులకు పరిహారం అందుతుంది. మీటర్లు పనిచేయకపోవడంతో పరిహారం కూడా అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలసాగర్ పథకాన్ని కూడా రద్దు చేయడం పండ్ల తోటల రైతులకు తీరని శాపంగా పరిణమించింది. ఈ పథకాన్ని కొనసాగిస్తే సబ్సిడీపై రైతులకు మొక్కలు, ఎరువులు పొందే అవకాశం ఉంటుంది. పథకాన్ని రద్దు చేయడంతో రైతులు పండ్ల తోటల సాగుకు ఆసక్తి చూపడం లేదు. పథకాన్ని పునరుద్దరించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ స్పందన కొరవడింది. ఈ క్రమంలో మామిడి తోటలను నరికివేసి ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులు దృష్టిసారించారు. ఒక్కొక్క మామిడి చెట్టుకు రూ. 40 చొప్పున భీమా కింద చెల్లించారు. సదరు భీమా కింద రావాల్సిన పైకం కూడా అందని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన మీటర్లు సరిగా పనిచేస్తే జరిగిన నష్టాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుందని తద్వారా భీమా సౌకర్యం కింద పరిహారం పొందవచ్చని రైతులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇంత వరకు మామిడి చెట్లకు పూత పూయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# భారతరత్న అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపాన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 66వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని రూపొందించి ఈనాడు ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే ఆయన చేసిన కృషి ఫలితంగానేనని, దానిలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కామ సంజీవరావు, కొండ్ర ఎల్లయ్య, పులి శ్రీనివాస్, బోడ రమేష్, మార్నేని వెంకన్న, కిషన్ నాయక్, గుంజె హనుమంతు, తప్పెట్ల వీరన్నలతో పాటు వివిధ సంఘాల, పార్టీల నాయకులు బి. విజయ సారధి, సాధుల శ్రీనివాస్, కొండపల్లి రామచంద్రరావు, మైసా శ్రీనివాస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగ ఫలాలను పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్‌దే**

**కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్**

దేశంలో, రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు అందించిన రాజ్యాంగ విధి విధానాలకనుగుణంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ ఫలాలు సకాలంలో సక్రమంగా అందించడంలో కేంద్రంలో ఉన్న బిజెపి,



రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలుచేయడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు డా॥ భూక్యా మురళీ నాయక్, పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు, చలమల్ల నారాయణ, ప్రసాద్, ఎండి అరుణ్, సత్యమనోరమ, లక్ష్మి, రాంచంద్రు, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.



# రూ.12 కోట్ల నిధులు... నిర్లక్ష్యం పనులు

మొదటి పేజీ తరువాయి...

ఇదిగో అదిగో అని అంటున్నారు. పలువురు నాయకులతో అనడంతో రోడ్డు పనుల అవతల ఇవతల ఏమేరకు వస్తాయో ఎవరెవరి ఇండ్లు కూలుతాయో తెలియకుండా అయోమయంగా ఉంది అంటున్నారు. తాడ్వాయిలోని మసీదు నుంచి హరిత హోటల్ అవతలకి పనులు చేపడుతారన్నారు. రోడ్డుకు మధ్య నుంచి ఇంటు వంద ఫీట్లు అవతల 50 ఫీట్లు అదేవిధంగా ఇవతల కూడా 100 ఫీట్లు లేదా 50 ఫీట్లు పనులు చేస్తారని అంటున్నారు. కానీ రోడ్డు విస్తరణ పనులు ఏమేరకు చేస్తారో తెలియకుండా ఉందటున్నారు. ఇది ఇలా ఉండగా రోడ్డు విస్తరణ పాటు సెంట్రల్ లైటింగ్ పనులు హైమస్ లైట్ల ఏర్పటూ ఉంటుందన్నారు. ములుగు కేంద్రం పసరలో కూడా రోడ్డు వెడల్పు చేసినట్లుగా పనులు ఉంటాయి. కీలోమీటరు పొడవున రోడ్డు విస్తరణ చేస్తే



లక్ష్యల రూపాయలతో నిర్మించుకున్న పెద్దపెద్ద భవనలు మేడాలు అంతస్థు బిల్డింగులు పోతాయని వ్యాపారస్థులు భయపడుతున్నారు. ఇదిఇలా ఉండగా ఇప్పుడు తాడ్వాయి అభివృద్ధికి ప్రగతి బాటలు వేసినట్లు అవుతుంది అని గిరిజన శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ అని హామి ఇచ్చారు. కానీ మంత్రి హామీ నేరవేరుతుందా అనే అనుమానలు వ్యక్తం అవుతున్నాయి.



టెండర్లు పూర్తి అయ్యి నాలుగు నెలలు దాటుతున్న ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించకపోవడం జరిగింది. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. నిర్లక్ష్యం నీడలో కాంట్రాక్టర్ ఉన్నాడు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రమాదలు జరుగుతున్నాయి. ప్రయాణికులు రోడ్డు దాటే క్రమంలో ఇసుక లారీలు ఢీ కొనడం, మోటరు బైకులు అదుపు తప్పి పల్టీ కొట్టాడం జరుగుతుంది. రోడ్డు విస్తరణ చేసినట్లైయితే ప్రమాదలు నివరించబడతాయి. వాహనలు రాకపోకలకు సులువుగా ఉంటుంది. రోడ్డు పనులు చేయకపోవడంతో మంజూరు అయిన రూ.12 కోట్లు మురుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

## కార్యాలయాల నిర్మాణాలు
# వేగవంతం చేయాలి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

మొదటి పేజీ తరువాయి...



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** వరంగల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం, జిల్లా పార్టీ కార్యాలయాం నిర్మాణాలు వేగవంతం చేయడంపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, త్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన హనుమకొండ ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష చేశారు. ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేష్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్, కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ప్రావీణ్య, కూడా ప్రాజెక్టు ఆఫీసర్ అజిత్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# దృష్టి లోపాలను సవరించేందుకే కంటివెలుగు

మొదటి పేజీ తరువాయి...



కంటి వెలుగు కార్యక్రమ అమలు ప్రణాళికపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లతో జిల్లా వైద్యాధికారులతో జగిత్యాల కలెక్టర్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వీడియాఓ కాన్ఫరెన్స్ జగిత్యాల కలెక్టరేట్ నందు హాజరైన వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ శ్వేత, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్ పాల్గొన్నారు. కంటి వెలుగు 2 కార్యక్రమంను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని జిల్లాలో కంటి వెలుగు రెండో విడుత కార్యక్రమాన్ని ప్రభావ వంతంగా నిర్వహించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, మున్సిపాలిటి కమీషనర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీపీవీ జగదీశ్, డీఎంహెచ్‌వో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

**- 6 బంగారు, 3 రజత,5 కాంస్య పథకాలు కైవసం**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** హర్యాన రాష్ట్రం గూర్గావ్ లోని ఇన్ఫినిటీ బాడ్మింటన్ హాల్లో ఈనెల 1,2,3,4 తేదిలలో 4 రోజుల పాటు ఒకొనావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 26వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో 22 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 11 మంది క్రీడాకారులు పాల్గొని 14 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే(ఫైట్) సబ్-జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్స్ విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారుల జి.శృతి,ఎస్ చక్రి,వి ప్రేమ్‌కుమార్, కె.సాయిచరణ్, కె.హర్షిత్‌రెడ్డిలు బంగారు పథకాలు సాధించగా, కె.సాయిచరణ్, డి.శ్రీజ,వి.స్నేహర్షితలు రజత పథాకాలు, జె.సాయివిగ్నేష్, ఎస్.సృజన్, వి.బాలాజీ,ఎస్ దేవర్షిలు కాంస్య పథకాలు సాధించినట్లు వివరించారు.

# మహిళల సంరక్షణకు ప్రాదాన్యం ఇస్తున్నాం

వరంగల్ ఫోలీస్ కమీషనర్

ఎ.వి రంగనాథ్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త డిసెంబర్ 06**

మహిళల సంరక్షణకు ప్రాదాన్యం ఇస్తున్నామని ఈ దిశగా కమీషనరేట్ ఫోలీసులు పని చేస్తు న్నారని వరంగల్ ఫోలీస్ కమీషనర్ తెలిపారు. గత రాత్రి వరంగల్ ఫోలీస్ కమీషనరేట్ కార్యాల యంలో జాతీయ లింగ సమానత్వ అవగాహన కార్యక్రమంలో బాగంగా లింగ వివక్షలేని సమాజ ంకోసం ఉద్యమం పేరిట నిర్మించిన రూపొం



దించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిచారు. అనం తరం కమీషర్ మాట్లాడుతూ మహిళలు పిల్లల భద్రతపై ఈ నెల 23 వరకు కమీషనరేట్ పరిది లోని ప్రతీ పోలీస్ స్టేఫనన పరిదిలో మానం అక్రమ రవాన నిర్మూలన ఆపద సమ యాల్లో ఫోలీసులను ఆశ్రయించాలి, బాల్య వివాహాలు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించ బడుతాయని అక్రమ రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు,కార్యక్రమంలో అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్, క్రై డిసిపి కె.పుష్పా రెడ్డి, ఎసిపి డెవిడ్ రాజు, షీ టీం ఇన్స్‌పెక్టర్ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## లైంగిక వేదింపులు చట్టరిత్య నేరం

### సీనియర్ సివిల్ జడ్జి ఉపేందర్‌రావు



**చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

లైంగిక వేదింపులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్పడిన సహకరించిన చట్టరిత్య నేరమని వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటి సెక్రటరి ఉపేందర్‌రావు అన్నారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ ఎట్ వర్క్ ప్లేస్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాల్లో వేదింపులు సాధారణ అంశమన్నారు. దీనిని చట్టపరంగా తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబందించి ఫోటోలు తీసిన వాటిని మరొకరికి పంచిన నేరమే అన్నారు. చట్టాలు ఎంతో కఠినంగా ఉన్నందున తాము జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు అధ్యాపకులు అవగాహన ఉంచు కొని లైంగిక నేరాలకు దూరంగా ఉండాలన్నారు. వీటితో పాటే మరికొన్ని చట్టపరమైన అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, లోకనాథరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హమీద్‌పాషా, డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్పూర్తితో దుప్పట్ల పంపిణీ

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

గిరిజన సార్వత్రిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక వేత్త గుగులోతు కిషన్ నాయక్ సారధ్యంలో డా॥ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని తన తండ్రి గిరిజన దళితుల అభివృద్ధి దాత హాతీరాం నాయక్ 8వ వర్ధంతి సందర్భంగా మండలంలోని రెడ్యాల, సికింద్రాబాద్ తండలోని ఆదరణ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు, మానసిక గ్రహస్తులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి హాతీరాం ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా॥ బిఆర్ అంబేద్కర్ స్పూర్తితో నిర్వాహకులు పార్వతి, మాలమహానాడు పోలిట్ బ్యూరో బెజ్జం ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 06:**

వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు డా. బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యంగా సృష్టి కర్త డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత రాజకియ నేత సంఘ సంస్కర్తగా బహుముఖ్య ప్రజ్ఞశాలిగా దేశానికి ఎన్నో సేవలు అందించిన గొప్ప మహనుభావుడని కొనియాడారు. అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలనకోసం ఎంతో కృషి చేసి చేశాడని ఈ రోజు మనం ప్రజాస్వామ్మాన్ని అనుభవిస్తున్నామంటే అ పుణ్యం అంబేద్కర్ చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెండ్ కుసుమ సతీష్ కుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, అసెంబ్లి కన్వీనర్ పోట్టి శ్రీనివాస్ గుప్తా, ఎస్సి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్ , వన్నాల వెంకటరమణ, చింతం భాస్కర్ చిటూరి అశోక్, సిద్దం, నరేష్ గొట్టికోప్పుల రాంబాబు బైరి నాగరాజు, చింతం రాజు, మాచర్ల రవిందర్, కొంక భాస్కర్ కోమాకుల నాగరాజు, కోట సతీష్, సాయి రామకృష్ణ, దొంగల కుమారస్వామి, జక్కున్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.అంబేద్కర్ వర్దంతి వేడుకలు



**వేలేర్ ప్రబాతవార్త డిసెంబర్ 06:**

రాజ్యాంగ రూప కర్త డా.బి ఆర్ అంబేద్కర్ 66వ వర్దంతి వేడుకలు మండలంలో అంబేద్కర్ సంఘాల ఆద్వర్యంలో మంగలవారం ఘనంగా నిర్వహించారు. పీచర గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు మహెందర్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు హజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత రాజకియ నేత సంఘ సంస్కర్తగా బహుముఖ్య ప్రజ్ఞశాలిగా దేశానికి ఎన్నో సేవలు అందించిన గొప్ప మహనుభావుడని కొనియాడారు. అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మూలనకోసం ఎంతో కృషి చేసి చేశాడని ఈ రోజు మనం ప్రజాస్వామ్మాన్ని అనుభవిస్తున్నామంటే అ పుణ్యం అంబేద్కర్ చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక రవిందర్, మండల అధ్యక్షుడు మరిజె నరసంహారావు, వైస్ ఎంపిపి అంగోతు సంపత్, కో అప్షన్ సభ్యులు జానీ, మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఫోలు తిరుపతి, నాయకులు మారబోయిన రా.ఉ, మ్యాకల యాదయ్య, లోనే రాజెందర్, ఏలూరి కళ్యాణ్, కొలిపాక వెంకటేష్, రామంచ సుధాకర్, కోయ్యడ రాజు, దామెర నరేష్, శంకర్‌రావు, చందర్ రావు, హరీఫ్, జగన్, జైహింద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా పై కదిలిన అఖిలపక్షం నాయకులు

- ఎమ్మేల్యేఅరూరి చొరవ తో ముందుకు
- ప్రభుత్వం భూమిని అంగుళం కూడ పోనివ్వం
- కబ్జాల నుండి కాపాడాలంటూ ఆర్డివో కు వినతి పత్రం



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 06:**

ఖిలావరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలి గ్రామ రెవెన్యూశాఖ పరిధిలోని బెస్తం చేరువు కు సంబంధించిన 241 సర్వే నెంబర్ లో ఒక ఎకరం కంటే పై చిలుకు ఉన్న చెరువు భూమిని ఇటివల కొంత మంది కబ్జా చేసిన విషయం తెలిందే. కబ్జాకు గురైన ప్రభుత్వ చెరువు శిఖం భూమి కోట్లకు విలువ చేసే భూమి విషయం పై కొద్ది రోజులుగా సాగుతున్న చర్చ అఖిల పక్ష నాయకుల తీర్మానాలతో సాగుతున్న పోరాటం తెరాస వరంగల్ అధ్యక్షులు వర్దన్నపేట నియోజకవర్గ ఎమ్మేల్యే అరూరి రమేష్ చొరవతో 43,44వ డివిజన్ బిజెపి కాంగ్రేస్ అన్ని పార్టీల నాయకులు దూకుడు పెంచారు. కబ్జా తతంగం పై కదిలిన అఖిల పక్ష నాయకులు అంగులం ప్రభుత్వభూమిని కూడ ఒదిలే ప్రసక్తేలేదని మండిపడ్డారు. కబ్జా దారులు ఎవరైనా సరే ఊరుకుండే ప్రసక్తి లేదని రాబోయె రోజుల్లో ప్రజ సంక్షేమాలకు ప్రజా అవసరాలకు అనుకూలంగా ఉపయోగాంచకోవాలను కునే భూమిని దొపిడి దోంగల లాగ ఎత్తుకు పొవాలని చూస్తే శిక్షతప్పదన్నారు. కబ్జా గురైన భూమికి అన్ని అధారాలు ఉన్నాయని గతంలో 1993వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సంబందిత రెవెన్యూ శాఖ అధికారులు డి మార్కేనేషన్ చేసి విద్యుత్ శాఖకు అప్పగించారని గుర్తు చేశారు. తిరిగి 2019 లో కూడ రెవెన్యూశాఖ వారు డి మార్కేనేషన్ చేసి విద్యుత్ శాఖకు అప్పగిస్తే వారు శాశ్వత కాంపొడర్ నిర్మించుకున్నారు. 314 గల సర్వే నెంబర్ ను 241సర్వే నెంబర్ భూమిలోని కి రివాలని చూస్తున్నారని. ఇలాంటి ఆధారలతో కూడిన విలువైన విద్యత్ భూమి యొక్క గోడలు కూలగోట్టి హద్దులు చేడగోట్టాలని యూసే కబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డివో మహెందర్ జికి కబ్జాకు గురైన చెరువు భూమి కి సంబంధించిన పూర్తి వివరాలతో కూడాన వినతి పత్రంను అఖిల పక్ష నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో 43,44వ డివిజన్ కార్పోరేటర్లు ఈదురు అరుణ విక్టర్, జలగం అనిత రంజిత్, అన్ని పార్టీల నాయకులు కంకణాల సంపత్ రెడ్డి, దొపతి జయపాల్ రెడ్డి, బండి సాంబయ్య యాదవ్, బన్న ప్రబాకర్, స్పందన్ గౌడ్, షణ్యుక రెడ్డి, చింత ప్రకాష్, వల్లాల రాము, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, మల్లాడి తిరుపతిరెడ్డి, యూకుబ్‌ఖాన్, జన్ను భరత్, మహ్మద్ జమిరోద్దీన్, సాంబరి కిషోర్, శివ కావటి సారయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

**CAUTION NOTICE**

As instructed by my clients; **(1) Sri Y. Balaraju S/o. Sri Y. Mallaiah, & (2) Sri P. Giridhar S/o Sri P. Kistaiah,** are purchased the lands admeasuring Ac.126.08 Gts., situated in Sy. Nos. 762 to 765, 788, 800, 802 to 808, 811, 812, 816, 821, 822, 824 to 832, 898, 924 in Pochanapeta Village, Warangal District, now in Jangaon District, Telangana State, through an agreement of sale dated 16-12-2015, from its original pattadars and paid with considerable amounts. On 20-04-2021, my clients have entered into MOU with the original pattadars and subsequent purchasers in respect of the aforesaid lands and agreed to comply several terms and conditions. Despite the said MOU., the original pattadars or the subsequent purchasers have not complied with any of the terms and conditions till date, causing my clients to further complications. Hence, the general public is hereby cautioned, not to enter into agreements of sale, lease, mortgage or any kind of mode of transfer with the original pattadars/subsequent purchasers, or claiming through them anybody in respect of the aforesaid lands. Inspite of it, if anybody enters into any agreement with them in respect of the above mentioned lands, they can do so with their own cost and peril, subject to costs and consequences arising thereof.

**N. Gangadhar,**
**R. Prabhulingam,**
**Advocates**
D.No.3-4-424, II Floor, Rahul Towers, Adj. Blood Bank, Narayanguda, Hyderabad-500 029, T.S., Cell:**9948093379.**

# పరకాల వార్త

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఘన నివాళ్లు అర్పించిన ఎంపిపి అనిమిరెడ్డి**

*రాయపర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞశాలిగా దేశానికి ఎన్నో సేవలు అందించి గొప్ప మహానుభావుడని కొనియాడారు. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. ఈ రోజు మనం ఈ ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామంటూ ఆ పుణ్యం అంబేద్కర్ చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మార్కెట్ డైరెక్టర్ యాదిగిరిరెడ్డి, భద్రునాయక్, అయిత జయకృష్ణ, పోలీస్ ఐత యాకయ్య, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత ఐత మల్లేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఐత సంపత్, ముద్రబోయిన సుధాకర్, చందురాముయాదవ్, యాదగిరి, పిరని వెంకన్న, జెరిపితోలు యాకన్న, బీరెల్లి సాంబయ్య, ఐత సాంబరాజు, ఐత రంజిత్, పీరాని రాంబాబు, ఐత భాస్కర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

*రాయపర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని ఆర్‌అండ్‌బీఆర్ కాలనీ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బిర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యవక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు, సర్పంచ్ చేదుపాక కుమారస్వామి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, అనిరెడ్డి, యాకుబ్‌రెడ్డి, ఉపసర్పంచ్ కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, మండల నాయకులు నాగపూరి సోమయ్య చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండంపేట యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

*మల్హార్‌రావు, ప్రభాతవార్త*

మండలంలోని కొండంపేట గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని మంగళవారం ఏఐసిసి కార్యదర్శి మంథిని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండంపేట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కుంభం శ్రీకాంత్ ఉపాధ్యాక్షులుగా శనిగరం సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ఇరుకు మనోహర్, కోశాధికారిగా మనుమండ్ల సునీల్ సంయుక్త కార్యదర్శిగా శనిగరం నరేష్, సలహాదారులుగా బోడ్డు శ్రావణ్ కార్యవర్గ సభ్యులుగా అడ్డూరి రఘు, ఆసీఫ్, రాకేష్, మహేందర్, శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నగరాణి లక్ష్మణ్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఇరుకు పోచయ్య, రాజేశ్వర్‌రావు, లక్ష్మి నారాయణ, శ్రావణ్, సోమేశ్వర్‌రావు, రాజయ్య, గోపాల్‌రావు, శ్రీకాంత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో అంబేద్కర్ వర్ధంతి

*కాటారం, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

మండల కే ంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 66వ వర్థంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి చిత్రపాటానికి పూలమాలలు వేసి, మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి వారి మాటాల్లో పాటల్లో అంబేద్కర్ గారిని స్మరించుకున్నారు. ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ గారి కృషిని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.



## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రత్న
## డా.ఆర్ డిఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి వేడుకలు

*కాటారం ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కూడలిలో బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచడం జరగింది. ఈ కార్యక్రమంలో మంథని సమాజ్‌పార్టీ నియోజకవర్గం ఇన్చార్జీ కందుగుల రాజయ్య. శంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్ మంతిని నియోజవర్గం అధ్యక్షులు రామిల్ల రాకేష్, గౌడ సంఘం నాయకులు పక్కల బాపు బహుజన్ సమాజ్ పార్టీ సెక్టార్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, కోడిపల్లి స్మామ్ధాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక స్థల వివాదంపై అధికారుల విచారణ

*రఘునాథపల్లి, డిసెంబరు6 ప్రభాతవార్త :*



మండలం లోని మేకలగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని నూతనంగా ఏర్పడిన జీబీతండా శివారులోని ప్రస్తుత సర్పంచ్ వెంకట్‌నాయక్ గతంలో తన భార్య పేరుమీద ఉన్నటు వంటి సర్వేనంబర్ 144/బి/1లోగల ఎకరం భూమిని శ్మశానవాటిక స్థలంకోసం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కానీ అదే భూమిని మళ్లీ సర్పంచ్ వెంకట్‌నాయక్ వేరొకరికి అమ్మినట్లు బానోతు జితేందర్‌నాయక్ ఆరోపణలుచేస్తూ అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ సీఈవో ఇన్‌చార్జి సీఈవో ఇన్‌చార్జి డీపీవో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సీఈవో, ఇన్‌చార్జి డీపీవో వసంత సమక్షంలో తహసీల్దార్ అన్వర్ శ్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలానికి సంబంధజంచిన రికార్డులు సరిగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శ్మశాన వాటి భూమి ఏమైనా కబ్జాకు గురైందా అలాగే ఉందా అనే విషయం కూడా అధికారులు అడిగి తెలుసుకున్నారు. భూమికి సంబంధించిన రికార్డులుసరిగా ఉన్నాయా లేవా అనేది తహసీల్దార్ పరిశీలించారు. పూర్తి విచారణ అనంతరం వివరాలు జిల్లా పై అధికారులకు వెల్లడిస్తామని వారు తెలిపారు. వీరితోపాటు ఎంపీడీవో మహ్మద్ హాషీం, పంచాయతీ సెక్రటరీ తండావాసులు పాల్గొన్నారు.

## బీజేపీ సంక్షేమపథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

*శాయంపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

శాయంపేట మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరయ్యారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఆమె మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 2023లో అధికారంలోకి రావడానికి ప్రతీ గ్రామంలో బూత్ కమిటీలు వేసి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో రమేష్, రామకృష్ణ, రవికిరణ్, రాకేష్, విజయ్, సురేష్, దేవరాజ్, చంద్రమౌళి, రాజశేఖర్, సుదర్శన్, కాజాపాషా, సుమన్ పాల్గొన్నారు.

**– ఘనంగా అంబేద్కర్ వేడుకలు..:**

శాయంపేట మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన చూపించిన దారి మనందరికి ఎంతోస్ఫూర్తి దాయకమని,వారి ఆశయాలను మన భవిష్యత్ తరాలకు తీసుకెళ్లే విధంగా చొరవ చూపాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, గడ్డం రమేష్, రామకృష్ణ, రాకేష్, సుదర్శన్, సంజీవరావు,మురళి, నవీన్, దేవరాజు, విద్యాసాగర్, రాజశేఖర్, విజయ్, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*శాయంపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :*

శాయంపేట మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీఎస్ఎస్,ఎమ్మార్పీఎస్, ఏబీఎస్ఎఫ్‌నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతికుమార్ మాటాడుతూ ఈదేశంలో పుట్టిన ప్రతీ జీవికి స్వేచ్ఛను కలిగించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి మొగ్గం సుమన్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల పవన్‌కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు అరికెల్ల దేవయ్య, యువజన నాయకులు శేఖర్, వంశీ, సతీష్, ప్రమోద్ పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు చేయూత ఇవ్వాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు6 ప్రభాతవార్త :*

ప్రభుత్వ బడులలో చదివే నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం తనవంతు సహకారం అందిస్తున్నానని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని నమిలిగొండ గ్రామశివారున గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి రేణుక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో గంటా రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అలాగే కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులతోపాటు పదవ తరగతిలో 10/10 సాధించిన వారికి రూ.10వేలు నగదు అందిస్తానని రవీందర్ తెలిపారు. అలాగే ఎంపీటీసీ గన్ను నర్సింహులు 9వాటర్ క్యాన్‌లను అందించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శించిన పిరమిడ్లు అందరిని అలరించి ఆలోచింపచేశాయి. గూడూరు మాజీ సర్పంచ్ పుల్లయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

◆కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలు పోయేలా ప్రభుత్వసంస్థల ప్రైవేటీకరణ ◆రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ◆పేదరికం చదువుకు అడ్డుకాకూడదు ◆మంత్రి దయాకర్‌రావు సహకారం మరువలేనిది ◆పరిశ్రమల స్థాపనతో జిల్లాలో నిరుద్యోగులకు ఉపాది ◆ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



పోచమ్మ మైదాన్, డిసెంబరు 6 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని మహేశ్వరి గార్డెన్‌లో నన్నపునేని నర్సింహమూర్తి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో శిక్షణ పూర్తిచేసుకున్న యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ట్రస్టుచైర్మన్ నన్నపునేని వాణి నరేందర్ హాజరయ్యారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యువతీ యువకులకు మెటీరియల్ అందచేశారు. ఇన్నిరోజులు కోచింగ్ ఇచ్చిన అధ్యాపకులను సన్మానించారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో 2లక్షల 25వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో 17లక్షల ఉద్యోగాలు, కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు పోయేలా ప్రైవేటీకరణ చేస్తుందని, రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర పన్నుతుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించాలన్నారు. కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు పోయేవిధంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని, రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మానన్నా మాకోసం తన జీవితాన్ని త్యాగం చేసి తనను ఇంతటివాడిని చేశారని, ఆయన స్ఫూర్తితో ఈ ట్రస్టు ప్రారంభించామని, నన్నపునేని నర్సింహమూర్తి చారిటబుల్ ట్రస్టు ద్వారాసుమారు 1800మంది యువతీ యువకులకు శిక్షణ పొందడం వారందరికి నేడు మెటీరియల్ అందచేయడం జరిగిందన్నారు. నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం తోపాటు అంబేదనకర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని మనం సాధించామన్నారు. అలాగే మంత్రి దయాకర్ రావు సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉన్న వ్యక్తి అని, వారిది గొప్ప సేవాగుణమని, దయాకర్‌రావు నేతృత్వంలో ముందుకు సాగుతామని నియోజకవర్గ అభివృద్ధిలో వారి సహకారం మరువలేనిదన్నారు. అదేవిధగా యువత ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంలో సైతం ఉద్యోగాలు సాధించాలని, ప్రభుత్వ కొలువులు సాధించని వారికి ప్రైవేటు కొలువులు దొరికేలా కృషిచేస్తామని, యువతీ యువకులు భవిష్యత్‌లో మంచి విజయాలు సాది ,ంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, చైర్మన్ డాక్టర్ హరిరమాదేవి, స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌గుప్తా, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముష్క మల్ల అరుణసుధాకర్, చింతాకుల అనిల్‌కుమార్, సురేష్‌కుమార్ జోషి, కావటి కవిత, భోగి సువర్ణ సురేష్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, అధ్యాపక సిబ్బంది, యువతీయువకులు పాల్గొన్నారు.

## బల్దియాలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



పోచమ్మ మైదాన్, డిసెంబరు 6 ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బల్దియాకు చెందిన వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్ గుండుసుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీమ్ ముఖ్యఅతిథులుగా హాజరై బల్దియా ఆవరణలో గల బాబా సాహెబ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. న్యాయవాది, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశానికి ఎన్నోసేవలు అందించిన గొప్ప మహానుభావుడని కొనియాడారు. అనంతరం బల్దియా జేఏసీ అధ్యక్షులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో దార్శనికుడు మహాత్మా జ్యోతిబాపూలే- సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మేయర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బల్దియా అధికారులు, టీఎస్ఎం, ఆర్‌పీఎస్ అధ్యక్షులు బొట్ల భిక్షపతి, సీఐటీయు అధ్యక్షుల టి.ఉప్పలయ్య, జేఏసీ కార్యదర్శి గోల్కొండ శ్రీను,కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్పుల ధర్మరాజు, రాజారపు బాస్కర్, పోలెపాక కుమార్, కోశాధికారి బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల స్పెషల్‌డ్రైవ్

శాయంపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త :



శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యుత్ బిల్లులు, బకాయిలు, మీటర్ లేకఉండా విద్యుత్ వాడుతున్న వారిపై విద్యుత్‌చౌర్యం కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్‌నాయక్, శాయంపేట ఏఏఈ రాజ్‌కుమార్,పరకాల ఏఏఓ, సబ్ ఇంజనీర్ చుక్కారావు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, విజిలెన్స్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

బారత రాజ్యాంగ నిర్మాత ,గొప్ప ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, భారతరత్న బాబాసాహెబ్ డా.అంబేద్కర్ అని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. మహాపరి నిర్వాస్ దివాస్ సందర్భంగా బిజెపి హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పి ంచారు. భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, బాబాసాహెబ్ భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ అని, వారి యొక్క ఆశయాలను ప్రదాని నరేంద్రమోడీ ఆచరణలో చేసి చూపిస్తున్నారని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దర్ధంతి సందర్భంగా మంగళవారం హన్మకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు జన్ను మధు ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రప టానికి పూలమాల వేసి రావు పద్మ మరియు జిల్లా నాయకులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ అన్ని పార్టీలు అంబేద్కర్ పేరు చెప్పి వారి స్వాలభం కొరకు వాడుకున్నారని ఆరోపిం చారుఅని, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మాత్రం అంబేద్కర్ విగ్రహం పెడతామని చెప్పి అయిదు సంవత్సరాలు గడుస్తున్న దానిన ప్రారంభించలేదు అని, ఈ రోజుకి కూడా కేసీఆర్ దళితులను ఒక ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని, వారి అభి వృద్ధికి కొరకు చేసింది ఏమి లేదని విమర్శి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగరావు, కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్ రెడ్డి, కందాకట్ల సత్యనారాయణ, నాను నాయక్, రామిండ్ల బాబురావు, సాయద్దుదిన్, రమేష్, జీవన్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




## స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 6 ప్రభాతవార్త :

స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యా లయ ఎస్సీ, ఎస్టీసెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ దూరవిద్య ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు బోధనా బోధనేత సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కేయూ డాక్టర్ అంబేద్కర్ స్టడీసెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుడకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సమ్మయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క చరిత్రను, నేటి విద్యార్థులు చదువుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**– ఆర్ట్స్ కళాశాలలో..:** హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిష్టర్ కిష్టయ్య, అధ్యాపకులు కరుణాకర్, ఫిరోజ్, శేషు, లింగయ్య, సదాశివ్, విద్యార్థులు పాల్గొన్నారు.

**– యూనివర్శిటీ మహిళా కళాశాలలో..:** సుబేదారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.ఎస్ఎల్.సౌజన్య మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**–దూరవిద్యా కేంద్రంలో..:** కేయూలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దూరవిద్యాకేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఈసం నారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కార్యక్రమంలో కేయూక్యాంపస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదెసమనమయ్య, కేయూఎస్‌డీఎల్‌సీ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంగాల ఎఫేమ్‌రాజ్, కేయూ అధ్యాపకులు, ఎమ్మార్పీఎస్ జాతీయ నేత సంకినేని వెంకట్, వడ్డేపల్లినాగరాజు, బీఎస్ఎఫ్ ప్రెసిడెంట్ కల్లే ప్రశాంత్, ఎంఎఫ్ ఇన్‌చార్జి బొచ్చు తిరుపతి, మంద సంశన్ పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

పోచమ్మ మైదాన్, డిసెంబరు 6 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా చింతల్ ప్రాంతంలో వారి విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్ హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిదులు స్థానికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బీజేపీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్.అంబేద్కర్







**నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

బడుగు బలహీణ వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 66వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేదావుల్లో ఒకరని తాను రాసిన రాజ్యాంగం ఫలితంగా భారతదేశంలోని బడుగు బలహీణ వర్గాలు తలెత్తుకొని గౌరవంగా బ్రతుకుతున్నాయని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డి, గుంటి కిషన్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, బాణాల ఇందిరా, ఎండి.పాషా, నాగిశెట్టి పద్మప్రసాద్, గంధ రజిత, చంద్రమౌళి, రామసాయం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి, టీఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు కల్లపెల్లి సురేష్, పట్టణ అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్ పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. 66వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి. రఫి, డిప్యూటీ తహసీల్దార్ మధుసుదన్, ఆర్ఐ స్వామి, ఉపసర్పంచ్ మేకల సదయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మండల కార్యాలయం సమీపంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్ల స్వామి, కుల పెద్దలు అబ్బదాసి సుధాకర్, యాకయ్య, కన్నం మదార్, యూత్ అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, బొక్కల రజినీకార్, కన్నం సందీప్, చంటి, శేఖర్, సాగర్, వంశీ పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

భారత రాజ్యాంగ నిర్మాత అసమానతలు లేని భారత సమాజం కోసం పనిచేసి ప్రపంచ మేదావిగా గుర్తింపు పొందిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వం ప్రైవేటు కార్యాలయాలతో పాటు దళిత సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు కూడలిలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, తహసీల్దార్ దూలం మంజులలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చరిత్రపై మండల కేంద్రంలోని ప్రభుత్వ సెకండరి పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వ్రకృత్వ పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు అంబేద్కర్ చిత్రపటంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టుసాంబయ్య, స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యఓతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతిని అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ప్రతాప్, పరికి నవీన్, ప్రకాష్, అధికారులు, అనాధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాలుబంధం కాలువ కబ్జాను పట్టించుకోని అధికారులు



**నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలోని సర్వాపురం శివారు జాలుబంధం కాలువ రియల్ ఎస్టేట్ వెంచర్లతో కబ్జా చేస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యఓతన నీటిపారుదల శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జాలబంధం కాలువను కబ్జా చేస్తూ 88వ సర్వే నెంబర్లు రియల్ ఎస్టేట్ వెంచర్ చేస్తున్నప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే అధికారులు స్పందించి కాలువను సర్వే చేసి కాలువ కబ్జాకు గురైన భూమిని అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలని కాలువ ఒడ్డును రోడ్డుగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ యజమాన్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, నర్సంపేట మండల యూత్ జనరల్ సెక్రటరి బొంత రజిత తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం డీటీఎఫ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ఇష్టారాజ్యంగా జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసం సర్దుబాటు చేయాలి తప్పా కొన్ని చోట్ల ఉపాధ్యాయులకు అనుగుణంగా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖాధికారి సర్దుబాటులో అందినంత దండుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ విద్యారంగాన్ని నాశనం చేస్తున్నారన్నారు. దీనిపై డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఉద్యమ బాట చేపట్టబోతుందన్నారు. ఈ నెల 8న వీవో కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఇందుకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సరళ, సంఘ బాధ్యులు యాకయ్య, ఉమాశంకర్, కొమురయ్య, కట్టస్వామి, రవి, ఈర్య, రోజ, పుష్ప, దేవి, వెంకటయ్య, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పేయిర్‌లో ర్రాష స్థాయికి ఎంపికైన భవిష్య



**నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

వర్ధన్నపేటలో నిర్వహించిన ఇన్‌స్పేయిర్ సైన్స్ ఎగ్జిబీషన్‌లో మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని పూస భవిష్య చేసిన ఎగ్జిబిట్ ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరి ఉషారాణి పేర్కొన్నారు. భవిష్య చిన్ననాటి నుండి చదువులో పోటి తత్వాన్ని అలవర్చుకొని శోదించి సాధించాలనే తపనతో ఉండేదని ఈ నేపథ్యంలో గైడ్ టీచర్ సాంబమూర్తి పర్యవేక్షణలో తయారు చేసిన రేషన్ ఏటిఎం ప్రాజెక్టు పర్యవేక్షకులు ప్రశంసలు పొందిందన్నారు. అనంతరం విద్యార్థినిని కరస్పాండెంట్ మరియాదాస్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## డీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తూ డిప్రేషన్లకు పాల్పడుతున్న వరంగల్ జిల్లా విద్యాధికారి వాసంతిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న డీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తూముల రఘువీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ఆవరణంలో మధ్యాహ్న భోజన విరమ సమయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థను బలహీణ పరుస్తూ అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తూ బంధు ప్రీతితో పక్షపాత వైఖరిని వ్యవహరిస్తూ జిల్లా విద్యావ్యవస్థను గందరగోళంలోకి నెట్టివేస్తున్న జిల్లా విద్యాధికారి వాసంతిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 8న జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు నిర్వహించతలపెట్టిన ఈ మహాధర్నాను ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జీ.కిషన్, జిల్లా కౌన్సిలర్ తంగెళ్ల అరుణాదేవి, గోవర్ధన్, యాకుబ్‌రెడ్డి, కిషన్, సంగీత, రవీందర్, రమేష్, ఊర్మిళ, రామస్వామి, అర్జున్ సాగర్, రాజిరెడ్డి, రావూఫ్ పాల్గొన్నారు.

## హమాలీ కూలి రేట్లు పెంచాలి




**నర్సంపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

హమాలీ కూలి రేట్లు పెంచాలని టిఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. రైస్‌మిల్ హమాలి కార్మికుల కూలి రేట్లు గడువు డిసెంబర్ 30 2022తో గడువు ముగుస్తుందని రాభోయే రెండు సంవత్సరాలకు నూతన రేట్ల ఒప్పందం చేయాలని కోరుతూ టీఆర్ఎస్‌కేవి అనుబంధ సంఘం హమాలీ యూనియన్, ఏఐటియుసి అనుబంధ సంఘం హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం అందించారు. పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకొని జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ లేబర్ అధికారులు వెంటనే స్పందించి గడువులోపు కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి నూతన రేట్లు ఒప్పదందం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కొల్లూరి లక్ష్మినారాయణ, గుండబోయిన కొమురయ్య, గుంపెల్లి మునీశ్వర్, అమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, డివిజన్ అద్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, మంద మల్లయ్య, చంద్రమొగిళి, సమ్మయ్య, కుమారస్వామి, కనకమల్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను పరిశీలించిన నోడల్ అధికారి

**చెన్నారావుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మండల నోడల్ అధికారి సృజన్‌తేజా పలు పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. స్థానిక చెన్నారావుపేట, అక్కల్‌చెడ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మన ఊరు మనబడి అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహణ ఎలా చేస్తున్నారంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, మల్లయ్య, హరి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం.

## ఎమ్మెల్యే సీతక్క

## అంబేద్కర్‌కి ఘణంగా నివాళులు

## అంబేద్కర్ వ్యతిరేకులను తిప్పికొట్టండి

*మంగపేట డిశంబర్06, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగాన్ని కొన్ని రాజకీయ పార్టీల నాయకుల వారి స్వార్థం కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర జరుగుతుందని, దీనిని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం మంగపేట మండలంలోని కమలాపురం, రాజుపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని పురష్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలని ఆయన దేశానికి దిశానిర్ధేశం చేశారని సీతక్క పేర్కొన్నారు. అంబేద్కర్ ఖ్యాతిని మసకబారే విధంగా చేస్తున్నారని అదే క్రమంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మన దేశంలో వారి ఆటలు సాగవన్నారు సీతక్క. రాజ్యాంగం ద్వారానే భారతదేశానికి సరైన గుర్తింపు వచ్చిందన్నారు.

కమలాపురంలోని అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏజన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన సీతక్క**

మంగపేట మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ లబ్ధి దారులకు ఆల్ ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క చెక్కులను అందించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడు తుండటంతో ఆయన ఇంటికి వెళ్ళి సీతక్క పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

దుప్పట్ల పంపిణీ చేసిన సీతక్క. మంగపేట మండలంలోని రామచంద్రునిపేట(సంగంపల్లి) గ్రామ పంచాయితీ పరిధిలోని సుమారు 25నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,ఉమ్మడి జిల్లా పాధ్యక్షులు పూజారి సురేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, ఆక ఆరధాక్రిష్ణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతా రావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూభ్‌ఖాన్, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, కమలాపురం గ్రామ అధ్యక్షులు వేమా రవి, ఇస్సార్‌ఖాన్, ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, అయ్యోరి యానయ్య, మైప లాలయ్య, చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, చౌళం వెంకటేశ్వర్లు, హిదయ తుల్లా, పల్లికొండ యాదగిరి, యూత్ మండల అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేందర్‌బాబు, వెంగళ బుచ్చిరెడ్డి, ఎర్రంగాని సురేష్, తుమ్మల ముఖర్జి, తీగల మల్లారెడ్డి, తాలూకా సంపత్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.










# అంబేద్కర్ ఆశయ సాధనకై ఉద్యమించాలి...

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్

*పర్వతగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటికీ కుల వివక్ష,అంటరానితనం, అనేక రూపాలలో కనబడుతుందని అసమానతల నిర్మూలన జీవితాంతం కృషి చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకై ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ పిలుపునిచ్చారు. మంగళవారత పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళిలర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ మాట్లాడుతూ కులం పేరుతో దళితులపై అనేక దాడులు కొనసాగు తున్నాయని,అంటరానితనం ఇంకా నిర్మూలన కాలేదని,అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని, దానికోసం పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసిన విఫలమవుతున్నారని,భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడంతో,రిజర్వేషన్ల ఉపయోగం లేకుండా పోతుందనిఅన్నారు.దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అప్లై చేసిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని దళిత బంధు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని దళితులకు ప్రత్యేక స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ప్రతి దళిత కుటుంబానికి 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను కల్పిస్తే ఆ రిజర్వేన్లను తొలగించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని,ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని అన్నారు.అసమానతలు లేని సమాజం నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని దాని సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్, కెవిపిఎస్ మండల నాయకులు ఆబర్ల రాజు, ఏకాంబరం, సునీత, దర్గయ్య, కార్తీక్, సంజయ్, పాల్గొన్నారు.



# కాటాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్దంతి వేడుకలు

## చిత్రపటానికి పూలమాలతో నివాళులు

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వర్ రావు

*తాడ్వాయి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అబేద్కర్ వర్దంతి వేడుకలు తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో పీఆర్టీయుటిఎస్ అసోసియేట్ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వర రావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న జన్మించి ఎంతో కష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొని కసితో కృషి, పట్టుదలతో చదివి ప్రపంచ దేశాల్లోనే తనకంటూ గుర్తింపు పొందారని తెలిపారు. భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను భారతరత్న అవార్డుతో ప్రభుత వ్వం సత్కరించిందని ఆయన పేర్కొన్నారు. భారత దేశం గర్విచందగ్గ డా. బిఆర్ అంబేద్కర్ దళితుల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని, డిసెంబర్ 6, 1956న స్వర్గస్తులైనారని ఆయన తెలిపారు. చిన్న తనంలోనే అడుగడుగున అవమానాలను, బాధలను, అంటరాని తనాన్ని, పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో రాత్రింబవళ్లు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని ఆయన వివరించారు. అదే విధంగా భారత రాజ్యాంగం రచనను తన భుజస్కందాలపై వేసుకొని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి అతి పెద్ద రాజ్యాంగాన్ని మనకిచ్చారని, సంఘసంస్కర్తగా, ఆర్దికవేత్తగా, న్యాయవేత్తగా తగిన గుర్తింపు పొందారని మానేశ్వర్ తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు కొనసాగించేలని, ఆయన ఇచ్చిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని సరైనా వారకి వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి గౌరవమ్మ, నర్సింగరావు, ఇర్ప నాగేశ్వర్ రావు, యూత్ లీడర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

## ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు

వెంకటాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త : డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్థంతి వేడుకలు జడ్ ప్రెహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మేధావి, ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. బాల్యంలోనే ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని దేశం గర్వించేస్తాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, అంబేద్కర్, సాంబయ్య, శ్రీనివాస్, కిరణ్, మహేష్, జ్యోత్స్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్దంతి

## భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్

## టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

## ములుగు గ్రంథాలయ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

*ములుగు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్థంతి వేడుకలు ములుగు పట్టణంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రామ్ నాయక్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, కో ఆప్షన్ సభ్యులు యూనిస్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ కోగిల మహేష్, మండల అధ్యక్షులు బైకాని సాగర్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, ముఖ్య నాయకులు రమేష్ రెడ్డి, రాందాస్, బల్గూరి నవీన్, గజ్జి నగేష్, మేర్గు సంతోష్, గడ్డం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాల పంపిణీ

## దుర్గం సూరయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సూరయ్య

**తాడ్వాయి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంగ్ల భాష ప్రచారకులు డా. దుర్గం సూరయ్య మంగళవారం ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలు తన తండ్రి స్మారకార్థం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొవడానికి ఆంగ్ల భాష ప్రాముఖ్యతను కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రానున్న భవిష్యత్ కాలంలో ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులకు అందజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రంథ పాలకులు రాములు నాయక్, అధ్యాపకులు కిషన్, బిక్షం, రాజ్ కుమార , రాజు, అశోక్, శ్రీలత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి**

*జనగామటౌన్, డిసెంబరు6 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూత్‌స్థాయి కార్యకర్తలు ప్రతీ వార్డుల్లో అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని బీజేపీ జిల్లా



పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంకు ముందుగా బీజేపీ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న 30వార్డులలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా బూత్‌స్థాయి కార్యకర్తలు పనిచేయాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టే విధంగా ప్రతీ బీజేపీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని, టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లోజనగామ జిల్లాలోకాషాయ జెండా ఎగురవేసే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త బూత్‌స్థాయిలో ఒక సైనికునివలె పనిచేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శోభనబోయిన శివరాజ్‌యాదవ్, సౌడరమేష్, భువనగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ బల్ల శ్రీనివాస్, జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి సందుల సందీప్, పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ ముగింపువేడుకలు

*పాలకుర్తి, డిసెంబరు6 ప్రభాతవార్త :*

ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం మండలంలోని బమ్మెర గ్రామంలో నియోజకవర్గ దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, అధ్యక్షుడు శీల అంజయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాతనే దివ్యాంగుల సంక్షేమంకోసం ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని వారు అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు సహాయ సహకారాలు అందచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, గ్రామ అధ్యక్షుడు శివరాత్రి వెంకటేశ్, బొంకూరి ఉప్పలయ్య, దిండిగాల వెంకన్న, గాధరి యాదగిరి, కుమారస్వామి పాల్గొన్నారు.




# డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భారతరత్న డాక్టర్.బీఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని జనగామ జడ్పీచైర్మన్, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో చౌరస్తా వద్ద మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కొనియాడారు. అనంతరం జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సంపత్, టీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, యూత్‌నాయకులు మబ్బు ఉదయ్, ఇతర నాయకులు, పార్టీశ్రేణులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

**-జనగామ అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో..:**

అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజనసంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గిరిమల్లెరాజు అధ్యక్షతన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్‌చైర్మన్ రామ్‌ప్రసాద్, దళితరత్న అవార్డు గ్రహీతలు డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ రాజమౌళి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మారబోయిన పాండు, కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, వాంకుడోతు అనిత, గాదెపాక రాంచందర్, అంబేద్కర్‌సంఘం పట్టణ అధ్యక్షులు ఉడుగుల సాగర్, బొట్లవెంకటేశ్, దళజతనాయకులు మల్లిగారిరాజు, పసుల ఏబేల్, రావెల రవి, తిప్పారపు విద్య్, కందుకూరి ప్రభాకర్, పారునంది వెంకట్, ప్రణీత్‌రెడ్డి, స్వామి, అజ్మీరస్వామినాయక్, స్వచ్ఛందసంస్థ నాయకులు మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, తిప్పారపు ప్రసాద్, వెంకట్‌స్వామి, ఎల్లేశ్, ఆశీర్వాదం, తాళ్లపల్లి సురేష్, బక్కశ్రీను, బొట్ల రవీందర్, బొట్ల రమేష్ పాల్గొన్నారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని శివునిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో, స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్‌సెంటర్ వద్దగల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావి, సమతవాది, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా బోధించు, సమీకరించు, అవసరమైతే పోరాడు అనే మాటలను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోజిల్లాస్టాండింగ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రం రాజు, మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, మండల నాయకులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, వీహెచ్‌పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు, ఎంఎస్పీ మండల కోఇన్‌చార్జి అలువాల రాజు, కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు కొల్లూరి సంపత్, తుడుంరాజు, టీఆర్ఎస్ నాయకులు గుర్రం బాలరాజు, మహేందర్, కైసర్, కర్రెనవీన్, బావండ్లపల్లి బాలరాజు, బీసీసంఘం నాయకులు జంగిటి సిద్దులు, అఖిల్, కర్రె ప్రశాంత్, దేవరకొండ మల్లేశ్, కర్రె వెంకటయ్య, అల్వాల గాలయ్య పాల్గొన్నారు. అలాగే బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడినడ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి రైతు బంధు జిల్లా అధ్య క్షులు ఇర్రి రమణారెడ్డి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, జిల్లానా యకులు గిరబోయిన అంజయ్య, కృష్ణంరాజు, సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, రవీంద ర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు మంగళవారం టీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెరాస పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో తెరాస మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, సర్పంచ్ వి.యాకాంతరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, టీఆర్ఎస్‌నాయకులు, కత్తుల యాకయ్య, కరుణాకర్, రంగయ్య, వెంకన్న, శ్రీనివాస్, కొమురయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు డి.సంపత్, నాయకులు నిరంజన్, రవికుమార్, పి.సోమేశ్వర్, బీఎస్పీ నాయకులు భాస్కర్, చెరిపల్లి కుమార్‌బాబు, యాదగిరి, సోమనర్సయ్య, రవి పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో..:**

జఫర్‌గడ్ మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను తెరాస నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడారు. అదేవిధంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామసర్పంచ్ వెంకట నర్సింగరావు, ఎమ్మార్పీఎస్‌నాయకులు వేర్వేరుగా పూల మాలలువేసి నివాళులర్పించారు. కార క్రమంలో టీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.









# అంబేద్కర్ ఆలోచన విదానాన్ని అమలు చేయ్యాలి

## ◆అంబేద్కర్ ప్రపంచ మేధావి ◆ సిఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 06:** మండల కేంద్రంలోని స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్దంతిని మండల కేంద్రంలో అంబేద్కర్ నాయకులకు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ ప్రపంచ డా.బిఆర్ అంబేద్కర్ బడుగు బలహిన వర్గాలకే కాకుండా అన్ని వర్గాలకు రాజ్యంగ సవరణలో పొందు పరచాలని దళితులకు కాకుండా అన్ని వర్గాలకు రాజ్యంగ సవరణలో పొందు పర్చరని అన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల స్వప్న మాట్లాడుతూ అంబేద్కర్ విధి విధానాలపట్ల ప్రజలు అర్దం చేసుకోవాలని ఆయన రాసిన రాజ్యాగాన్ని భాగ చదవాలని అన్నారు. డా . బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్స వాలను పురస్కారించుకుని ప్రతి ఏడు ఘనంగా నిర్వంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల స్వప్న, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, వైస్ ఎంపిపి నగేష్, మేకల భాపు రావు, ఉపాధ్యక్షులు శేషగిరి, సర్పంచ్ల ఫోరం, అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, బూరుగుల రామారావు, రైల్వే బోర్డ్ మెంబర్ స్వామి, వెంకటేశ్ యాదవ్, అధ్యక్షులు



ఎంపిటిసిలు పొరమ్ అధ్యక్షులు కడారి రాజు, గొల్లే మహేందర్, టీఆర్ఎస్ వి నాయకులు వినయ్ గౌడ్, మార్కెట్ కమిటి మెంబర్ పిట్టల మహేందర్ సాతూరి చంద్రమౌళి, బొంకూరి రవిందర్,అంగాల ఆనంద్, అల్లకొండ రాజు గొర్రె మహేందర్, జూపాక జెడ్సన్, చదిరం వసంత, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాలులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు

**ఐనవోలు ప్రభాతవార్త డిసెంబర్ 06:**



రాజ్యాంగ రూప కర్త డా.బి ఆర్ అంబేద్కర్ 66వ వర్దంతి వేడుకల సంధర్బంగా టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూపెల్లి కొంరయ్య అధక్షతన మండల కేంద్రంలో ఎంపిపి మార్నేని మధుమతి రవిందర్ రావు మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సబ్బండ వర్గాలకు సమ న్యాయం జరిగేలా అంబేద్కర్ కృషి మరవ లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంపుల మోహన్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపిటిసి కొత్తూరి రల్పన మధుకర్, ఉప సర్పంచ్ సతీష్, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి రాజశేఖర్, గౌడ నియోజక వర్గ అధికార ప్రతినిది మిద్దెపాక రవిందర్, దుర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు, జిల్లా ఆత్మ కమిటి డైరెక్టర్ రాజు, మాజీ సర్పంచ్లు సమ్మయ్య, కో ఆప్షన్ సభ్యులు గుంశాలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పరమేశ్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, మండల పార్టీ బిసి,ఎస్సీ,ఎస్టీ యువత పోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్, సురేష్, అబ్బాస్, అనీ, నరేష్, అరుణ్ కుమార్, వార్డు సభ్యులు మహెందర్, అవోక్, మాజీ సొసైటీ చైర్మన్ వెంకన్న, నాయకుల రాజు, దేవదాస్, బాబు, కుమారన తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటి ఆధ్వర్యంలో తెరాస సైనికుల సమావేశం

**వేలేర్ ప్రభాతవార్త డిసెంబర్ 06**



మండలంలోని పీచర గ్రామంలోని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా.టి రాజయ్య ఆదేశాల మేరకు గ్రామ కమిటి ఆధ్వర్యంలో తెరాస సైనుకుల తయారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఆత్మచైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్మకర్త ఒక సైనుకుల్లా పని చేయాలని ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ప్రతి పక్షాల కుట్రలను తిప్పికొట్టాని ప్రతి కార్యకర్త కార్యదీక్షుడిగా కొనపాగాలని తెరాస అభ్యర్ది గెలుపుకోసం ప్రతి 200మందకి ముగ్గురిని నియమించి వారి ఆద్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేక రవి, మండల తెరాస అధ్యక్షుడు మర్రిజ నరసంహారావు, వైస్ ఎంపిపి సంపత్,కో ఆప్షన్ జానీ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఫోలు తిరుపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షారుఖ్, మేకల సారయ్య, రాజేందర్, హరీఫ్, కొయ్యెడ మహెందర్, షరీఫ్, మలికి రాజిరెడ్డి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటీయూ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

### ◆ పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 06:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయి పేట సీఐటీయూ ఏరియా కమిటి రన్వీనర్ గణేపాక ఓలెలు అధ్యక్షుతన సీఐటీయూ నూతన కార్యాలయం ప్రారంబోత్స వానికి ముఖ్య అతిధిగా జాతీయ నాయకులు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి పాలడుగు భాస్కర్ హాజరై మాట్లాడుతూ డా. బిర్ అంబేద్కర్ 66వ వర్ధంతి రోజున సీఐటీయు కార్యాలయం ప్రారంభించడం సంతోషం అన్నారు. దేశంలో ప్రజలందరి కోసం కల్పించిన హక్కుల ద్వారా ఎర్ర జెండా అనేక పోరాటాలు చేసి పని గంటలో మార్పు సెలవు దినాలు ఇఎస్ఐ పీఫ్ ప్రసుతి సెలవులు అంబేద్కర్ తీసుకువచ్చిన రాజ్యాంగం చట్టాలు అని గుర్తు చేశారు. సీఐటీయు కార్యాలయం భరోసా ఇచ్చేలా కార్మికుల పై దోపిడి అన్యాయలపై పోరాటాలకు కార్మిక ఐక్యత కు కార్యాలయాలను ఉపయోగించు కోవాలని సమస్యలు వచ్చినప్పుడు కలసి కట్టుగా పరిష్కరించుకోవాలి అన్నారు. ఇక్కడ జరిగే అన్యాయలకు సీఐటీయూ కమిటి ఎప్పుడు అందుబాటులో ఉంటు కార్మికుల కు సహకారం అందిస్తామన్నారు. మాలోతు సాగర్ మాట్లాడుతూ సీఐటీయు యూనియన్ సలహాలు పిలుపు మేరకు నడుచుకుంటూ అనేక ఉద్యమాలు చెయ్యాలి అన్నారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగాశాయిపేట ఏరియా కమిటి సభ్యులు రత్నం దాసు పెద్ద రాజు, ప్రకాష్, సంపత్, అనిల్, ప్రభాకర్, బాబురావు, జన్న భరత్ కూన రాధిక సరస్వతి సంపత్ రఘుపతి మాలోతు ప్రత్యూష ఉసిల్ల చందు సతీష్ పాల్గొన్నాం.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మగా వైద్య, క్రీడా కార్యక్రమం

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 06**



లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ ఆద్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆపద్బందు వారి ఆద్వర్యంలో పైడిపెల్లి ప్రభుత్వ పాళశశాలలో ఉగిత వైద్య శిభిరం, ఆట వస్తుఉల పంపిణీ కర్యాక్రమం మంగళవారం నిర్వహింవచారు. ఈ కార్యక్రమం డా.బి లక్ష్మినారాయణ, డా.అశ్విని ఆద్వర్యంలో సుమారు 150 మంది బాల బాలికలకు వైద్య పరీఓలు నిర్వహంచి అవసరమైన ఓషదాలు అందించారు. పాళశాల పిల్లలకు నిర్వహించారు. ఈ కార్యమ్రం ద్వారా వలబోజు శ్రీనివాసా ఛారి లయన్స్ క్లబ్ ఆపద్బందు వారి తల్లి గారి జ్ఞాపకార్ధం ఐదు వేల రూపాయల విలువ చేసే ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జన్ను అనిల్, లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ అధ్యక్షుడు అప్పరాజు రాజు, సెక్రెటరి నరహరి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆపద్బందు అధ్యక్షుడు ఆదెపు రమేశ్, సెక్రెటరి భిక్షపతి, శ్రీనివాప చారి, సుగ్రీవ చారి, అరుణ్, పాఠశాల ప్రదానోపాద్యాయులు పి.శైలజ, ఉపాధ్యాయులు కళాదర్, రాధాకృష్ణ, నాగలక్ష్మీ, ఆనందం, ఆనందచారి, రాణి, రహమతున్నీస, అనితా రాణి, శ్రవణ్‌కుమార్, జన్ను బాబు, జన్ను రవి, సాయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## లింగ ఆధారిత హింసపై జాతీయ అవగాహన సమావేశం




**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 06:** హసనపర్తి మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కళాశాలలో లింగ ఆధారిత హింస పై జాతీయ అవగాహన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళ పోలీస్ విభాగము వరంగల్ పోలీస్ ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్ద ఎం.సి.ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు పిల్లల భద్రత పై మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, డిగ్రీ కళాశాల ప్రన్సి పాల్ వింధ్యారాణి అధ్యక్షుతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన షీ టీమ్స్ వరంగల్ సర్కిల్ ఇన్సె పెక్టర్ వై.సంజీవ రావు, ఎ.హెచ్.టి.యు సర్కిల్ ఆన్స పెక్టర్ సుజాత మాట్లాడుతూ అదిపరాశక్తి అని తెలిపో తెలియకో సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొని పరిష్కారం చేసుకోవాలని తల్లిదండ్రులకు లెక్చరర్లకు చెప్పుకోవాలని లేదంటే షీ టీమ్స్ మానవ విక్రయా రవాణా నేర నిరోధక విభాగం పోలీసులకు సమాచారం ఇచ్చి లైంగికంగా వేంధించే వాళ్ళ భరతం పట్టాలని కోరారు. రాష్ట్రంలో లాభార్జన కొరకు సులువుగా ఎంచుకుంటున్నా ముఠాల నుంచి రక్షించబడాలని ఎవరికి వారే తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే బ్రోతల్ హౌస్‌లలో బంధించబడుతూ బానిస పని పిల్లలుగా వేధించ బడుతున్నారు. ఆడ పిల్లలు ఇనిస్టాగ్రామ్ పేస్బుక్ యూట్యూబ్ చూస్తూ కాలాని వృధా చెయొద్దని వీలైనంతవరకు అపరిచితుల వ్యక్తుల తో పరిచయాలు విడియోస్ ఫోటోస్ షేర్ చేయెుద్దు అని సమస్యవస్తే వెంటనే స్పందించి సంచంధిత అధికారులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలుపాలని సూచించారు. సమస్య వస్తే 100,112,181,10981930 లాంటి టోల్ ఫ్రీ నెంబర్లు ఉపమోగ్చాఉ కోవాలని కోరారు. ఈ సమావేశంలో అధికారులు షీటీ ఎస్సై విద్యాసాగర్, కుమారస్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ వింధ్యారాణి, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సమితి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, డిస్టిక్ ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, హసనపర్తి పోలీస్ స్టెషన్ ఉమెన్ సేఫ్టీ వింగ్ కౌన్సి లర్ గీతా భరోసా సెంటర్ కౌన్సి లర్ రజిత సాగరిక కానిస్టేబుల్ శ్రీనివాస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సి పాల్ శ్రీలత డిగ్రీ విద్యార్దినీలు డిగ్రీ కళాశాల లెక్చలర్ల బృందం పాల్గొన్నారు.

## డా బి.ఆర్ ఆంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

**నడికూడ,ప్రభావార్త:** నడికూడ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడులకు జరిగాయి. మండల కేంద్రంలో ఎంపిపి మచ్చ అనసూర్య,



జెడ్పిటిసి కొడెపాక సుమలత స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వీరితో పాటు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ మరియు టీఆర్ఎస్ మండల స్థాయి,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో మాలమహానాడు నాయకులు రాష్ట్ర అదికార ప్రతినిది నీరటి రాములు ఆద్వర్యంలో మాలమహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పలువురు ఆయన చిత్ర పటాలకు మరియు అంబేద్కర్ విగ్రహాలకు వర్దంతిని పురస్కరించుకొని పూలమాలలో నివాళులర్పించారు.

## ఏజెన్సీలో ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తా...!

**-అన్ని రంగాలలో ముదిరాజులు వెనకపడిపోయారు**

**-ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రగతికి బాటలు వేస్తా**

**-అందరి సహకారంతో ముందుకు అడుగులు**

**-హర్షం వ్యక్తం చేసిన ముదిరాజుల మండల అధ్యక్షుడు రంగానబోయిన జగదీష్**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీలో ఉంటున్న ముదిరాజులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. తాడ్వాయిలో అయన మాట్లాడుతూ.. చాలా కాలంగా సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించి అభివృద్ధికి దోహదపడుతానని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు పారిపాలిస్తున్నప్పటికి ముదిరాజుల సమస్యలపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. పక్క ఇల్లు లేని వారు గుడిసెల్లోనే కాలం వెల్లదిస్తున్నారని, ఉన్నత చదువులు చదవలేక అర్థిక సమస్యలు ఎదురుకావడంతో ఆ చదువులను నిలిపి వేసి కూలి పనులు చేస్తూ తల్లిదండ్రులకు భారంగా ఉన్నారని, భూములు లేని నిరుపేదలు కూలిచేస్తనే పూట గడుస్తుంది అనే విధంగా ఉన్నారని అన్నారు. అర్థిక సమస్యలు ఎదురుకావడంతో యువతి, యువ కులు ఉద్యోగం రాక నిరుద్యోగులు అయ్యారని, రాజకీయాల్లోను ముది రాజులకు సమాన స్థానం కలిపిం చాలని డిమాండ్ చేశారు. సరైన వైద్యం అందక వ్యాధులు సోకి ఆనారోగ్యలతో అవస్థలు పడతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



పొల్లు దేవందర్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నాదుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల అధ్యక్షులు రంగానబోయిన జగదీష్ అన్నారు. తన వంతు బాధ్యతను నిర్వహించి ముదిరాజుల అభివృద్ధికి పటుపాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధీరనగరం, నరసింహపురం, బస్‌స్టాండ్ ఏరియా, ఎర్రగడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్లకొండలో ఘనంగా 66వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*పర్వతగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా



మంగళవారం వడ్లకొండ గ్రామంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఆమడగాని రాజు యాదవ్ మరియు వల్లందాస్ రంగయ్య, ఎక్స్ ఎంపీపీ పర్వతగిరి మరియు కరిముల్లా దుర్గారావు టీర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, జుట్టుకొండ పెద్ద నర్సయ్య, కోఆప్షన్ మెంబర్ జుట్టు కొండ రమేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మోడీ రమేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుట్టుకొండ మాధవి రాజు, వార్డ్ మెంబర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిరుపేదలకా పార్టీ కార్యకర్తలకా ?

**కాంగ్రేస్, టిఆర్ఎస్ పంచుకుంటున్నారు**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*వెంకటాపూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

దళిత బంధు పథకాన్ని నిరుపేదల కోసం ప్రవేశపెట్టారా లేక పార్టీ కార్యకర్తల కోసమా అని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ప్రశ్నించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బూత్ కమిటీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని కాంగ్రేస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు నిరుపేదల సంక్షేమం కోసమని నీతులు చెప్పడం ఎందుకని ఆయన అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమయ్యాయని ఆవేదన చెందారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని, నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఒద్దుల రామదాసు, కొంతం దేవెందర్, డ్యాగల రాజు, మండల ప్రశాంత్, తిరుపతి, మల్లేశ్,రాజు, సురేశ్, రాజ్ కుమార , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*పర్వతగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలోని అల్లూరి సీతరామరాజు విగ్రహం దగ్గర మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసిన సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, వార్డు సభ్యులు నాగుల బాబు, చీదురు తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్ చీదురు కిష్టయ్య, మాజీ ఎఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్‌ను ఢీకొట్టిన ఇసుకలారీ

*రఘునాథపల్లి, డిసెంబరు6 ప్రభాతవార్త :*

హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిలోని రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్‌గేట్ సమీపంలో వాటర్ ట్యాంకర్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో ఇరువు డ్రైవర్లకు తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం



జరిగింది. స్థానికుల కథనం ప్రకారం జనగామ ధర్మకంచకు చెందిన కొలిపాక లక్ష్మణ్ హైవేపై మొక్కలకు నీళ్లు పట్టే వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోమల్ల టోల్‌గేట్ సమీపంలో వాటర్ ట్యాంకర్‌తో మొక్కలకు నీళ్ల పడుతుండగా హన్మకొండ నుంచి జనగామ వైపు అతివేగంగా వస్తున్న ఇసుకలారీ వెనుకాల ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్ బోల్తాపడి డ్రైవర్ లక్ష్మణ్‌కు గాయాలు అయ్యాయి. లారీ బలంగా ఢీకొట్టడంతో లారీ క్యాబిన్‌లో ఉన్న జడ్చర్లకు చెందిన డ్రైవర్ జరుపుల లక్ష్మణ్ కాలు ఇరుక్కుపోయింది. ఎల్ అండ్ టీ సిబ్బంది వెంటనే ప్రత్యేక క్రేన్ సాయంతో క్యాబిన్‌లో చిక్కిన లారీ డ్రైవర్ జరుపుల లక్ష్మణ్‌ను బయటకు తీశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురి డ్రైవర్లను 108లో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ ఎన్.వీరేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీరామ్ విజయోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలి

*పాలకుర్తి, డిసెంబరు6 ప్రభాతవార్త :*

పాలకుర్తిలో నేడు (బుధవారం) జరిగే శ్రీరామ విజయోత్సవ శోభాయాత్రను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఇస్కాన్ అధ్యక్షుడు శ్రీశ్రీశ్రీ మహాశృంగదాస్ ప్రభూజి భగవత్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఈ యాత్ర హైదరాబాద్‌లోని హైదర్‌నగర్ నుంచి గీత జయంతి రోజున చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా ప్రారంభమైన యాత్ర రాష్ట్రంలో 45రోజులు సాగుతుందని తెలిపారు. తొలుత హైదరాబాద్ తరువాత భువనగిరి నుంచి మూడవ యాత్ర నేడు పాలకుర్తికి చేరుకుని , 8వ తేదీ వరకు యాత్ర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ యాత్రకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకూడా హాజరవుతున్నారని తెలియచేశారు. సమావేశంలో టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సర్పంచ్ వి.యాకాంతరావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మదార్, రామచంద్రయ్య శర్మ, సోమనారాయణ, వెంకటయ్య, అనిల్‌శర్మ, జగదీష్, రంగయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

*జఫర్‌గడ్, డిసెంబరు6 ప్రభాతవార్త :*

మండలంలని కూనూరు జడ్పీపాఠశాలకు చెందిన విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష



మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిదని సంస్థ ప్రతినిధి పల్లెరాజిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ దాతలు రేవూరి సంతోష్‌రెడ్డి ఆర్థికసాయంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 20మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష సామాగ్రిని అందచేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలను గత ఐదు సంవత్సరాల నుంచి దత్తత తీసుకుని కనీస అవసరాలను తీర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గాదెపాక భాస్కర్, చల్లకుమారస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి..: ఈవో చిరంజీవి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు6 ప్రభాతవార్త :*

మండలంలోని శివునిపల్లి గ్రామంలోని ఎంపీటీసీ గుర్రం రాజు ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన సీసీరోడ్డు పనులను ఈవో చిరంజీవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామంలోని ఎస్సీకాలనీలోని గుర్రం వెంకటయ్య ఇంటివద్దనుంచి తెలంగాణ క్రీడామైదానం వరకు రూ.6లక్షల జీపీ నిధులతో సీసీరోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామస్థులు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి సహకరించాలన్నారు. నాణ్యతలోపం లేకుండా సీసీరోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఈవో తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, గుర్రం ఏసుబాబు, చిట్టిబాబు, గుర్రం శంకర్, ఫాతికుమార్ పాల్గొన్నారు.

## చర్చిల్లో ప్రార్ధన పరికరాలకొరకు ఎమ్మెల్సీ కడియం ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు6 ప్రభాతవార్త :*

ఈనెల 25న జరగబోయే క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని చర్చిల్లో ప్రార్థన చేసుకొనుటకు గాను అవసరమయ్యే ప్రార్థన పరికరాలు వాటి కొనుగోలుకు సహకరించాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ చర్చి ఫాస్టర్లు మంగళవారం కోరారు. ఈమేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కడియం తమవంతుగా కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, సర్పంచ్ బాబు,ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## బ్యాంకు సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలి

మహముత్తారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని మాదారం గ్రామంలో మంగళవారం సిఎఫెల్ క్లస్టర్ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతులు బ్యాంకు సేవలను విస్త్రతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ రుణాలు, క్రాఫ్ట్ రుణాలను సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలన్నారు. తద్వారా వడ్డీభారం తగ్గుతుందన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ బ్యాంకు ద్వారా బంగారంపై రుణాలు ఇస్తున్నందున ఈసౌకర్యానిన ఉపయోగించుకోవాలని ఫీల్డ్ అధికారి హరికృష్ణ తెలిపారు. మాట్లాడుతూ బ్యాంకులో అన్ని రకాల భీమా అందుబాటులో ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు బాలకృష్ణ, జ్యోతి, మహిళలు విఓఏ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## జాతీయ నాణ్యత ప్రమాణాలనై అవగాహన

మహముత్తారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ నాణ్యత ప్రమాణాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి పరిశీలకులు డా. పి. రఘు, జిల్లా వైద్యాధికారి డా.శ్రీరాం, జిల్లా క్వాలీటీ మేనేజర్ డా. డి.భానుచందర్ పరిశీలించారు. అదేవిధంగా అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమంపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ కొమురయ్య, ప్రోగ్రామింగ్ అధికారి డా.శ్రీదేవి, డా.రామారావు, డా.జైపాల్, మండల వైద్యాధికారి డా.గోపినాథ్, డా.నవీన్, సిహెచ్ఓ విద్యాసాగర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బిజేపిలోకి పలువురు చేరిక

మహముత్తారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని మాదారం గ్రామంలో వివిధ పార్టీల నుండి సుమారు 50మంది మహిళలు, యువకులు బిజేపి పార్టీలో బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బిజేపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సునీల్ రెడ్డి స్వాగతించారు. బిజేపిలో చేరిన వారిలో సంజీవ్, సుమన్, కరుణాకర్, రమేష్ మహిళలు ఉన్నట్లు ప్రకటించారు ఈకార్యక్రమంలో బిజేపి మహముత్తారం మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్ కుమార్, కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, శివ, లక్ష్మణ్, మహేష్, పసుల లక్ష్మణ్, గ్రామస్థులు అర్జున్, అంజయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామానికి చెందిన నాయకపోడ్ కులానికి చెందిన కొయ్యల సమ్మయ్య మృతి చెందడంతో మంగళవారం ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అదేవిధంగా సమ్మయ్య కుటుంబానికి 25కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈపరామర్శలో జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, నాయకులు గుంటి కిష్టయ్య, లక్ష్మయ్య, గుంటి అశోక్, పోలం సంతోష్, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సునీల్ రెడ్డి పరామర్శ

కాటారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మీపురం, దామెరకుంట గ్రామాల్లో సంతోషం రాజిరెడ్డి, పెంట మల్లిఖార్జున్, రాంశెట్టి దేవయ్య, ధీకొండ బసవయ్య, పెంట వెంకన్న, అదేవిధంగా కాటారం మండలకేంద్రంలో ఇప్పలగూడెం, గారెపల్లికి చెందిన చీమల కనుకమ్మ కుటుంబ సభ్యులను బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, ఓబిసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి, కట్టెకోళ్ల పర్వతాలు, బాసాని రామస్వామి, పెంట మధు, ఎస్కే రౌఫ్, పెంట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**-ఎంపిపి దావో వినోద**

చిట్యాల. డిసెంబర్ 06, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, సర్పంచ్ ఆకుల రవీందర్, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్, ఏవైసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్ల మల్లయ్యలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యస్ఫూర్తిని దేశ నలుమూలల చాటిన గొప్పవ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు నేరెళ్ల ఓదెలు, దొడ్డికిష్టయ్య, గుర్రపు రాజేందర్, చెక్క నర్సయ్య, గుర్రం రాజమౌళి సరిగొమ్ముల రాజేందర్, మాసు రమేష్. కే రమేష్, రాజేందర్, రవితేజ నేరెళ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండల కేంద్రంలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్

**-ఇండ్లలో కాలిపోయిన ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు**

చిట్యాల, డిసెంబర్ 06, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గృహాలకు సరఫరా అయ్యే విద్యుత్తు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో మండల కేంద్రంలోని సుమారు వంద పై చిలుకు గృహాలలో షార్ట్ సర్క్యూట్ సంబంధించి ఫ్యాన్లు విద్యుత్ బల్బులు రిఫ్రిజిరేటర్లు కాలిపొయినట్లు బాధితులు తెలిపారు. ఫోస్ట్ ఆఫీస్‌లోని కంప్యూటర్లు గ్రామా పంచాయితీలోని సిసి కెమెరాలు పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ మెయిన్ వైర్లు తెగిపోయి షార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. అనంతరం మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాలను అంధించడం జరిగిందని తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు చింతిస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మల్హార్‌రావు ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు రుద్రారం బస్వాపూర్ అంబేద్కర్ సెంటర్, తాడిచర్ల వల్లెంకుంట, మల్లారం, ఎడ్లపల్లి తదితర గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రుద్రారం బస్వాపూర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయా గ్రామాల్లో మరియు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్, ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, వైస్ ఎంపిపి బడితెల స్వరూప రాజయ్య, ఎడ్లపల్లి సర్పంచ్ జనగామ స్వరూప బాపు, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిందర్, అధ్యాపకులు దుప్పటి ప్రవీణ్, నరేందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, నాయకులు ఇందారపు చంద్రయ్య, కేసారపు చంద్రయ్య, కుంట సదానందం, రాజసమ్మయ్య, స్వాతిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

**-డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఐత తిరుపతిరెడ్డి**

**-మండల డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

మల్హార్ రావు, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిటిఎప్ జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొయ్యూరులోని ఎంఆరీ ్స భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మట్లోడారు. గత కొన్ని సంవత్సరాలుగా బదిలీలు. పదోన్నతులు చేపట్టక ఉపాధ్యాయులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల లేక భోదన జరగడం లేదన్నారు. అనేక పాఠశాలల్లో సా ్కవెంజర్లు లేక పాఠశాలలు అపరిశుభ్రంగా మారాయని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా పరాయని ఆవేదన వ్యక్త చేశారు. అనంతరం డిటిఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిటిఎఫ్ మండల అధ్యక్షులుగా జి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్కె మోహరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం వంశీకృష్ణ ఎం సదానందం, బి సంపత్ ఎల్ జగన్‌నాయక్ కార్యదర్శులుగా ఎండి శుభాన్ బి కవిత చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా జె రాజయ్య ఎలక్షన్ అధికారిగా వి కుమారస్వామిలు వ్యవహరించారు. ఉపాధ్యాయులు కె గంగరాజు సాంబయ్య డి వెంకటేష్, కృష్ణవేణి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గోన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఈఓ రాజేందర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఆకుదారిమమత రాయమల్లు,



మంగళపల్లి తిరుపతి, సజ్జనపుస్వామి, నూనే రాజు, బద్ది సమ్మయ్య, ముంజంపల్లి మురళీదర్, జక్కం రవికుమార్, చల్ల రేణుక, వజ్రమణి, కమీషనర్ అవినాష్, టిఆర్ఎస్ నాయకులు మాదాసు తిరుపతమ్మ, చింతనిప్పుల వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి.



**టేకుమట్ల, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

టేకుమట్ల మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్య ంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబ ేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, టేకుమట్ల ఎంపిటిసి ఆదిసునిత రఘు, బహుజన సమాజపార్టీ మండల అధ్యక్షుడు సంగీ రవి, (టిఎస్) ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణిగుంట్ల రాము, (టిఎస్) ఎమ్మార్పీఎస్ జిల్లా అధ ్యక్షుడు ఎలుకటి రాజయ్య, అ ంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వారు కొనియాడారు. దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా రాజ్యాంగ నిర్మాతగా సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ సర్పంచ్ పండుగ శ్రీనివాస, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షులు అంబాల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ మండల అధ్యక్షుడు మారపల్లి కొమురయ్య, మచ్చ సారయ్య, అక్కల రాజయ్య, మచ్చ సర్వోత్తమ్ తదితరులు పాల్గోన్నారు

## సింగరేణి ఆద్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరిం చుకొని సింగరేణి ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఎంవి రావు, వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు, నాయకులు హేమానాయక్, రమేష్, క్రాంతి, శ్రావన్, కిష్టస్వామి, మండల శ్రీనివాస్, సంజీవరావు తదితరులు పాల్గోన్నారు.

## గ్రంధాలయ చైర్మన్ సన్మానించిన ప్రవేట్ స్కూల్ అసోసియేషన్

**భూపాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు నాగుల దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి ఉడుత సాంబయ్య, డీఈఓ రాజేందర్, కిషన్, బర్ల స్వామి, కృష్ణమోహన్, రాజ్‌మహ్మద్, తిరుపతి, జోసప్ పాల్గోన్నారు.

## ఆర్టిస్టు కనకం రాజేందర్ కు దళిత కళారత్న అవార్డు

**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 06:**



తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారుడు హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన కనకం రాజేందర్ కు దళిత కళా రత్న అవార్డు అందుకున్నారు. రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని నేరెళ్ల వేణు మాధవ్ ఆడిటోరియంలో నిర్వహించిన కళా కళకారుల సమ్మేళన వేడుకలలో గాన గంధర్వుడు పద్మశ్రీ గంటసాల 100 జయంతి వేడుకలలో పలువురి చుతుల మిదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హజరై పలువురు గాయకులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యమ్రంలో రోజా క్రియేషన్స్ డైరెక్టర్ ఆలేటి శ్యాంసుందర్ ఇన్సె పెక్టర్ విజయ్ కుమార్ మట్టేవాడ ఎస్సే ఆర్ రామారావు ఆదర్శ కాలేజీ బూర విద్యాసాగర్ సినీ సంగీత దర్శకులు రాఘవేందర్ బాలాజి క్రియేషన్ రవీందర్ పాల్గొన్నారు.

## ఎ.బి.వి.పి అధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 06:**

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహనగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహిం చారు. 66వజయతి సందర్భంగా నగ రంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడ రాజేందర్ మాట్లాడుతూ అంబ్కేర్ ఆశయాల సాధనకోసం విద్యార్దులు ఎల్ల వేళలా కృషి చేయాలని ఆదర్శంగా తీసుకోవాలని భారత రాజ్యంగానిర్మాణ కర్త అంబేద్కర్ సూూంచించిన విధాంగా భారత రాజ్యంగం పట్ల భారత సార్వభౌమత్వం పట్ల అందరూ విధేయత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.బి.వి.పి వరంగల్ మహనగర అధ్యక్షులు పెరుగు శ్యామ్, కార్యదర్శి ఆరెపల్లి సుజిత్, హన్మకొండ జిల్లా కన్వీనర్ అయిత నిఖిల్ విభాగ ఎస్ఎప్టి కన్వీనర్ దేరంగుల గణేష్ ఏబివిపీ నాయకులు కార్తీక్ రణయ్ సంతోష్ సిద్దార్ధ సంతోష్ని ఝాన్సి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం కోవిధుడు డా. అంబేద్కర్

### 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్

**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 06:**

బారత రాజ్యాంగం నిర్మాణ కర్త ప్రపంచ దేశాల కోవిధుడు డా. అంబేద్కర్ అని 66విడిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. బాబాసా హెబ్ అంబ్కేర్ 66వ జయంతి సందర్భంగా మండలంలో ని అంబేద్కర్ విగ్ర హనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పి ంచారు. అంబేద్కర్ ఆశమాల సాధన కోసం విద్యా ర్దులు ఎల్లవేళలా కృషి చేయాలని ఆదర్శంగా తీసుకోవాలని భారత రాజ్యాంగ నిర్మాణ కర్త అంబేద్కర్ సూచించిన విధంగా భారత రాజ్యాంగం పట్ల భరత సార్వబౌమత్వం సట్ల అందరూ విధేయత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డివిజన్ నాయ కులు వివిధ హోదాల చైర్మన్లు డైరెక్టర్లు తదితరుతు పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు సమకాలకుడు డా.బి.ఆర్ అంబేద్కర్

### ..బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర సభ్యులు బన్న ప్రభాకర్



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 06**

గ్రేటర్ వరంగల్ 43వ బివిజన్ ఎస్సి మోర్చా అధ్యక్షులు ఎర్ర రాములు అధ్వర్యంలో డా. బి. ఆర్ అంబేద్కర్ వర్దంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి ఎస్సి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహంకాళి జిల్లా ఇంచార్జి బన్న ప్రభాకర్ హజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బన్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలో మహమేధావిగా సంఘ సంస్కర్తగా న్యాయ శాస్త్ర వేత్తగా కిర్తిగాంచిన డా. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న కన్ను మూశారని అన్నారు. భారత రాజ్యంగ శిల్పిగా డా. అంబేద్కర్ కు భారత రత్న అవార్డు ను భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అబినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిల్ల మల్లయ్య, మన్నే సాంబయ్య, ఎర్ర కిష్టయ్య, ఎడ్ల ఐలయ్య, ఉసిల్ల సుధాకర్, మన్నే స్వామి, బన్న అనిల్, తరుణ్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా భూమే పొనుగోడు ఆసుపత్రి

## - అనుమతులకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం- నిద్రమత్తులో సంబంధిత అధికారులు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

ఒకప్పుడు మహబూబాబాద్ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం పట్టణంలో అప్పటి అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారం అనేకమంది ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. తర్వాత మహబూబాబాద్ మేజర్ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీ, జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తర్వాత మున్సిపల్ చట్టప్రకారం అధికారులు ఇచ్చే అనుమతుల మేరకు ఎవరైనా సరే ఇంటి యజమానులు ఇళ్లను నిర్మించుకోవాలి. ఇప్పుడు అలా కాకుండా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ఓ ఇంటి యజమాని తనకున్న స్థలంలో మున్సిపాలిటీ చట్టప్రకారం ఇళ్లు గాని, ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థకు ఉపయోగపడే భవనాలు గాని నిర్మాణం చేసేటప్పుడు ఖచ్చితంగా ఇంటి చుట్టూ సుమారు మూడున్నర మీటర్ల స్థలం వదిలి భవనాలను నిర్మించుకోవాలి. అలా కాకుండా పొనుగోడు ఆసుపత్రి పేరుతో కొద్దిపాటి అనుమతులు మున్సిపాలిటీలో తీసుకొని దాని ఆధారంగా బహుళ అంతస్థుల




నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం మున్సిపాలిటీ అధికారులు, పాలక మండలికి తెలియకుండా ఉంటుందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి ప్రక్కన ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా పొనుగోడు ఆసుపత్రి పేరుతో భవన నిర్మాణం చేస్తుంటే మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మున్సిపాలిటీలో ఇలాంటి భవనాలకు అనుమతులు ఇచ్చే టౌన్‌ప్లానింగ్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడెక్కడ భవనాలు నిర్మాణం జరుగుతున్నాయి? వాటికి అనుమతులు ఉన్నాయా లేవా? ఒకవేళ ఉంటే ఎంతవరకు ఉన్నాయి. వీటన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపైన ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాగే కొనసాగితే మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం కూడా గండిపడక తప్పదని పేర్కొన్నారు. ఇదే విషయమై పొనుగోడు ఆసుపత్రి యజమానిని కొంతమంది అడిగితే నేనొక్కడినే ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నానా, పట్టణంలో అనేకమంది ఇలా పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకొన్నారని పొంతన లేని సమాధానం చెపుతున్నారన్నారు.

**మున్సిపాలిటీ చట్ట ప్రకారం మూడంతస్తులే టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్**

జిల్లా కేంద్రంలో ఎవరైనా సరే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకోవాలంటే మున్సిపాలిటీ చట్ట ప్రకారం మూడంతస్తుల వరకు అనుమతులు పొందవచ్చని అంతకన్నా ఎక్కువ అంతస్తులు నిర్మించాలంటే ఇంటి స్థలాన్ని బట్టి ఖచ్చితంగా మున్సిపాలిటీ చట్ట ప్రకారం 10 శాతం మున్సిపాలిటీకి మార్టిగేజ్ చేయాలి.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**మరిపెడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

కుల రహిత సమాజం కోసం కృషి చేస్తూ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డా॥ బిఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రియుడని సర్పంచ్ జినక మణి అన్నారు. మంగళవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో



భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్యలు కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాడి సాధించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పలమ్మ, వినయ్, విజయ్, వెంకన్న, ఉప్పల య్య, రాంబాబు, రాజన్న, వెంకటేష్, నాగరాజు, స్టాలిన్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీసుల ఉక్కుపాదం

**మరిపెడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలు సైతం



పెరుగుతున్నాయని ఈ నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను అవలంభిస్తున్నామని సిఐ సాగర్ అన్నారు. మంగళవారం పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు కొత్తపుంతలు తొక్కుతూ వివిధ రంగాలకు విస్తరిస్తున్నాయన్నారు. నేటి టెక్నాలజి మనిషి జీవితంలో భాగమైపోయాయన్నారు. జనాభా కంటే ఎక్కువగా సెల్ ఫోన్లు వాడటం వలన సైబర్ నేరాలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడుతూ సామాన్య ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవ చేయడమే పోలీసుల కర్తవ్యమన్నారు. టెక్నాలజీ ఎంత పెరుగుతుందో అదే స్థాయిలో సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఈ నేరాలను అరికట్టేందుకు టోల్‌ఫ్రీ నెం.1930ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కస్తూర్బా విద్యాలయాల్లో టెండర్లకు ఆహ్వానం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా 2022-23 విద్యా సంవత్సరానికి గాను కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు, మోడల్ పాఠశాలలు, వసతి గృహా విద్యార్థుల నోటు పుస్తకాలు సరఫరా చేయుటకు రీ-షార్టు టెండర్లు వేయడం జరిగిందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 7 నుండి 9 వరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## బెల్టు షాపులను రద్దు చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

గ్రామాలలో బెల్టు షాపులు అధికంగా ఉండడం వలన అనేక ఇబ్బందులు అవుతున్నాయని వెంటనే వాటిని రద్దు చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కమిటీ సభ్యురాలు పాముల కళమ్మ మాట్లాడుతూ గ్రామంలో బెల్టుషాపులు అనుమతి లేకుండా ఏర్పాటుచేయడం వలన మధ్యతరగతి కుటుంబాలు, పేద రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, అందుకు అధికారులు వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, ఎండి అబ్బాషమ్మ, పుష్పమ్మ, సమ్మక్క, పూలమ్మ, షకీల, మంజుల, ధనమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శ ప్రియుడు అంబేద్కర్



**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల హరిజన, గిరిజన, మైనార్టీల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో కొన్ని పేజీలు రూపొందించిన రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడని మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం అమనగల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పూజారి మంగమ్మ, వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉపేందర్ యాదవ్, విస్సారపు దామోదర్ రెడ్డి, పూజారి ఉపేందర్, రాపోలు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, శ్రీపాల్ రెడ్డి, కృపాకర్ రావు, రమేష్, గౌస్ పాషా, తిలక్, రాజు, ఉప్పలయ్య, బుర్ర గోవర్ధన్, పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని మానవీయత దర్శకుడు డా॥ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రేరియన్ జి. విజయేందర్, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. శర్మ, ఎండి కబీర్, ధీరజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్‌కు ఘనంగా నివాళి

**బయ్యారం డిసెంబరు 6 ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్దంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ అద్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళ్లులు అర్పించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేపి నివాళ్లులు అర్పించారు.ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు రవిమాదిగ,ప్రజాకవి కొమిరె వెంకన్న,టిఅర్ఎస్ మండల ఉపాద్యక్షుడు తిరుమల ప్రభాకర్ రెడ్డి,న్యూడెమోక్రసి నాయుకులు తుడుంవీరభద్రం,సేవాలాల్‌నాయకురాలు అజ్మీరా కల్పనా సునీల్ నాయక్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి మాదిగ,మంద ఉమేష్,యంజెఎఫ్ జిల్లాఇన్‌చార్జ్ తుడుంరాజేష్‌మాదిగ, మబ్బుప్రశాంత్, ఏర్పుల ఉదయ్,గుండె సిద్దార్ద్,బిసి జనసభ రాష్ట్ర నాయకులు గౌని బాస్కర్ యాదవ్,బీజెవైయం యువజన అద్యక్షులు రాసాల నరేష్‌యాదవ్,టిఅర్ఎస్ పార్టీ జగ్గుతండ గ్రామ అద్యక్షుడు తునికిపాటి నాగేందర్ సిపియం పార్టీ నాయకులు వల్లాల వెంకన్న .షేక్‌యాకూబ్ తదితరులు నివాళ్లులు అర్పించారు.

## అంబేద్కర్‌కు జడ్‌పి చైర్ పర్సన్ ఘనంగా నివాళి

**బయ్యారం డిసెంబరు 6 ప్రభాతవార్త:**

బారత రాజ్యాంగ నిర్మాత బబాసాహెబ్ డాక్టర్ బీమ్‌రావు అంబెద్కర్ 66వ వర్దంతి సందర్బంగా మహబూబాబాద్ జిల్లా జడ్‌పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు అద్వర్యంలో మంగళవారం మండలలోని ఉప్పలపాడు లక్ష్మినర్సిహాపురం, బయ్యారం మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీల లోని అంబెద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సొసైటి చెర్మన్ మూలమదూకర్‌రెడ్డి, ఉప్పలపాడు సర్పంచ్ పద్మమిక్కు,యంపిటిసి తమ్మిశెట్టికుమారి, పగడాలశ్రీను,బొబ్బిలి కిరణ్,ఈర్లవీరభద్రం,షేక్‌మైమూన్,బురుగు గడ్డ ఎల్లయ్య,రాయల ఐలయ్య,అనబత్తుల క్రిష్ణ,జీడిమెట్ల వెంకటేష్, నెమలికళ్ల నరేష్,గుండాల రాకేష్,కడారి అరవింద్,టియంఅర్పిఎస్ మండల అద్యక్షుడు పోతురాజు శేఖర్ ,బరిగెల ఉపేందర్ ,మంద నాగరాజు,అలెగ్జాండర్ ,రాజేష్ విష్ణు సంపత్ రఘు రత్న వెంకటలక్ష్మి,నరసయ్య,లక్ష్మి నర్సింహాపురం అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గోని ఘనంగా నివాళ్లులు అర్పించారు.

## డిసెంబర్ 6ను బ్లాక్‌డేగా గుర్తించాలి

**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

బాబ్రీ మసీదును డిసెంబర్ 6న కూల్చివేయడం జరిగిందని అది విద్రోహకమైన చర్య అని దీనిని బ్లాక్‌డేగా గుర్తించాలని, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సామ పాపయ్యలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్లో సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మతోన్మాద శక్తులు, ఆర్ఎస్ఎస్ శక్తులు రామమందిరం పేరుతో బాబ్రీ మసీదును కూల్చివేసి మతఘర్షనలు సృష్టించి 30 సం॥లు అవుతుందని, అందుకే దేశ చరిత్రలో బ్లాక్‌డేగా ప్రకటించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాకేష్, ప్రదీప్, శ్యామల, స్వర్ణ, ప్రకాష్, వైష్ణవి, రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ డా॥ బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, వైద్యులు నేతావత్ వెంకన్న నాయక్, అమృ, ఎండీ రంజాన్ అలీ, కవిత, వెంకట రమణ, మురళీధర్ స్వామి, అనిత, మంజుభార్గవి, స్వర్ణ, విద్యాకమిటీ చైర్మన్ వీరన్న, జలగం వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీకే ఉంది

**ప్రతి ఇంటికి ఏదో రకమైన సంక్షేమ పథకాలు అందుతున్నాయి**

**ప్రతి ఇంట్లో కేసిఆర్ పోటో ఉండాలి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

*నెల్లికుదురు, డిసెంబర్ 7, ప్రభాతవార్త*

ఓట్లు అడిగే నైతిక హక్కు టిఅర్ఎస్ పార్టీకే ఉందని, ప్రతి ఇంటికి ఏదో రకమైన సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఈ క్రమంలో ప్రతి ఇంట్లో కేసిఅర్ పోటో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి మామిడి తోటలో తెరాస పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మెళన కార్యక్రమాన్ని నెల్లికుదురు పిఏసిఎస్ అధ్యక్షులు కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి అధ్యతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....పార్టీకోసం ప్రతి ఒక్కరు శ్రమించి పనిచేయాలని పార్టీ కన్నతల్లిలాంటిదని ద్రోహం చేయకూడదని సూచించారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని వారికి గుర్తింపు ఇవ్వాల్సిన బాద్యతనాపై ఉందన్నారు. తెలంగాణ ప్రజలు పులిబిడ్డలుగా నిలువాలన్నారు. బిజేపి పార్టీనుండి నాకు ఫోన్‌వచ్చింది తెలంగాణ పులి బిడ్డనైనందున నేను అమ్ముడు పోలేదని, ఎమ్మెల్యేలను కొనేవాళ్ళని పట్టిస్తారని అది తెలంగాణ పులిబిడ్డల వీర పౌరుషం అన్నారు. ఇక వైస్ షర్మిల రాజన్నరాజ్యం తెస్తుందటా..రాజన్నరాజ్యంలో ఈరాణి నడుస్తు ఒదట అని చమత్కరించారు. కాంగ్రేస్‌పార్టీ మునిగిపోయ్యే నావలాంటిదని, అనావకు కాంగ్రేస్ నాయకులే చిల్లులు పొడుచుకుంటు న్నారని, అది నీటితో నిండి ఎప్పుడు మునిగిపోతుందో తెల్వదన్నారు. గత పాలకులెవ్వరు రైతులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కేసిఅర్ రైతులకు దేశంలేని విదంగా అనేక సంక్షేమ పథకాలను అందిస్తు రైతు బంధువుగా ముద్రపడ్డారన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఅర్‌కే దక్కుతుందన్నారు.

**త్వరలో ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లా కేంద్రానికి :** మానుకోట జిల్లా కేంద్రానికి త్వరలో ముఖ్యమంత్రి కేసిఅర్ రానున్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రాలను మండల కేంద్రాలకు రూ.50లక్షలు, పెద్దగ్రామాలను రూ.20లక్షలు, తండాలకు రూ.10లక్షల చొప్పున నిధులను, మండలాల్లో మిగిలిపోయిన పలు రోడ్లను నిధులు, నూతన గ్రామపంచాయతీ భవనాలకు



రూ.25లక్షల చొప్పున నిధులు మంజూరి చేయించనున్నామన్నారు. గతంలో నెల్లికుదురు మండలం నుండి తొలగించి దంతాలపెల్లి మండలంలో చేర్చబడిన బొడ్లాడ గ్రామాన్ని నెల్లికుదురు మండలంలో కొనసాగించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి, సాదించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నికల్లో తన గెలుపుకు అఖండ మెజారీటి ఇచ్చిన నెల్లికుదురు మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసె దిశలో ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, నెల్లికుదురు, ఎర్రబెల్లిగూడెం, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, పొనుగోటి దేవేందర్‌రావు, గుండా వెంకన్న, రైతు బందు జిల్లా, మండల కోఆర్డీనేటర్లు భూక్య బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, తొర్రూరు ఎఎంసీ వైస్‌చైర్మెన్ విజయ్‌యాదవ్, సర్పంచ్, ఎంపిటీసి మండల అధ్యక్షులు బీముడు, బత్తిని అనీల్, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, నాయకులు వెన్నాకుల శ్రీనివాస్, పులి రామచంద్రు, యూత్ విభాగం జిల్లా నాయకులు యాకాంతం, జంగ వంశీ, పెరుమాండ్ల ఉపేందర్‌లతోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వివిద శాఖల తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ 66వ వర్ధంతి

*నెల్లికుదురు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో మంగళవారం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా 66వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలిట్‌భ్యూరో సభ్యులు, దళిత రత్న అశోద బాస్కర్ మాట్లాడుతూ.....తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఅర్ రాజ్యాంగాన్ని గౌరవించి దళిత బంధు రాష్ట్రంలో అమలు పరుస్తున్నందున మాలమహానాడు పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లా కేంద్రాల్లో నిర్మించే కలెక్టర్ కార్యాలయాల ముందు డాక్టర్ బిఅర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణి శ్రీనివాస్, ఎఈఓ గుగులోతు రాము, జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్, జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, ఓబిసి మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, తిలక్‌బాబు, రత్నపురం యాకయ్య, యాసం రమేష్, పులి రామచంద్రు, వరిపెల్లి ఉప్పయ్య, క్రాంతి కుమార్, ఆకుల ప్రభాకర్, కడారి వెంకటరమణ, మందుల ప్రభాకర్, సంజీవ, రాంబాబు, రజిని కుమార్, రాగిపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో........**

**నర్సింహులపేట :** నిమ్నవర్గాల అశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్ అంబేడ్కర్ అని పిఅర్‌టియు మండల శాఖ అధ్యక్షులు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి సంజీవ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఅర్ అంబేడ్కర్ 66వ వర్ధంతిని పురష్కరించకుని విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గ్రంధాలయ సేవలను వినియోగించుకోవాలి

*నెల్లికుదురు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

8,9,10వ తరగతి విద్యార్థులు గ్రంధాలయ సేవలను వినియోగించుకోవాలని కోరుతూ మండల కేంద్రంలోని వివిద పాఠశాలలకు



చెందిన ఎచ్‌ఎంలకు విజ్ఞాపన పత్రాలను అందచేసినట్లు స్థానిక గ్రంధాలయ అధికారి చారీ అభిషేక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పాఠశాలల్లోని 8,9,10వ తరగతి విద్యార్ధినీ, విద్యార్థులు గ్రంధాలయ పఠనంపై అవగాహణ కల్గించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి పాఠశాల నుండి 25మంది వరకు రూ.1వంద చొప్పున గ్రంధాలయ సభ్యత్వం పొంది, వారికి ఇష్టమైనటువంటి పుస్తకాలను వారివారి ఇండ్ల వద్దకు తీసుకెళ్ళి పుస్తక పఠనం చేసుకోవచ్చునని సూచించామన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎచ్‌ఎం ఖలీద్ ఆహ్మద్, జిల్లా పరిషత్ పాఠశాల ఎచ్‌ఎంలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీలతచే జారీచేయబడిన సర్కులర్‌ను అందచేసినట్లు తెలిపారు.

## మానవహక్కుల దినోత్సవం కరపత్ర ఆవిష్కరణ

*నెల్లికుదురు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

డిసెంబర్ 10న వరంగల్ పట్టణ కేంద్రంలోని ఆర్ట్సు అండ్ సైన్సు కళాశా లలో నిర్వహించే మాన వహక్కుల దినో త్స వంను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరణ చేసినట్లు హ్యూమన్‌రైట్సు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎచ్ వెంకటేశ్వర్లు, మందుల ప్రభాకర్ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ. ..భారత పౌరులుగా ఉండబడిన హక్కులు, బాద్యతల గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, జాతీ య మాలమహనాడు పోలిట్ బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్, మాల మహా నాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

*నర్సింహులపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై రైతు మృతి చెందన విషాధ సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని మూడావత్ తండాకు చెందిన ఆజ్మీర రాజు (45) తన వ్యవసాయ బావివద్దకు రోజువారి మాదిరిగానే వెళ్ళి పనులు చేస్తున్న క్రమంలో వ్యవసాయ బావివద్ద ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం మహబాద్ ఏరియా అస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతునికి బార్య, ఇద్దరు కుమారులున్నారు.



## పంచాయితీ నిధులలో గోల్‌మాల్

**డిపిఓ గంగా భవాని**

*దంతాలపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

దంతాపల్లి మేజర్ గ్రామ పంచాయితీలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం కేటాయించిన నిధులలో 14 అంశాలలో అవినీతి జరిగిందని వార్డు సభ్యులు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశాల మేరకు మంగళవారం మహబూబాబాద్ డిఎల్‌పివో గంగాభవాని విచారణ జరిపారు. అనంతరం గ్రామంలో బిసి, ఎస్సీ కాలనీలను తిరిగి పరిశీలించారు. కాలనీవాసులు తమకు త్రాగునీరు రావటం లేదని చెప్పటంతో సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు కాలనీలో నీటి సమస్యను వెంటనే తీర్చాలని సూచించారు. ఈ కార్యకక్రమంలో సర్పంచ్ దర్శనాల సుష్మిత, ఎంపీడీవో అఫ్సర్ పాషా, కార్యదర్శి లక్ష్మీకాంత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ అస్తిత్వ పోరు గర్జన విజయవంతం చేయాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త*

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించ తలపెట్టిన ఆదివాసీల అస్తిత్వ పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి



పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం,సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికిసిద్ధం కావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.జీవో 3ని యధావిధంగా అమలు చేసి ఐదవ షెడ్యూలు ప్రాంతంలో ప్రభుత్వం 29 శాఖలో ఉన్న ఖాళీలను ఆదివాసీలతో భర్తీచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోపడిగే నాగేశ్వర్‌రావు దొర రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు కొట్టెం ముఖర్జీ,జిల్లా ఉపాధ్యక్షులు తాటి సునీల్, పడిగె లింగయ్య,కల్తీ శ్రీనివాస్,సిద్దబోయిన సంజీవ్,కుంజ నర్సింగరావు అల్లెం జంపయ్యలు పాల్గొన్నారు.

## అలుమినీ అసోసియేషన్ కార్యవర్గం

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

విద్యార్థుల అభివృద్ధి, సమాజ హితం నినాదంతో మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులం పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న దామరవంచ గురుకుల అలుమినీ అసోసియేషన్ (డిజిఎఎ)కు నూతన కార్యవర్గాన్ని నియమించుకున్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో





నిర్వహించిన కమిటీ ఎన్నికలో అధ్యక్షుడిగా మల్సూరు, ప్రధాన కార్యదర్శిగా లక్పతి, ఉపాధ్యక్షులుగా రవి, రాజ్‌కుమార్, ప్రతాప్‌నాయక్, అధికార ప్రతినిధిగా మోహన్, కోషాధికారులుగా రాజేష్, భాస్కర్, సలహాదారులుగా బాపుసింగ్, దేవులాల్, ఆనంద్‌కుమార్, డాక్టర్ రాజేందర్, బాలాజి, కార్తిక్, మంగీలాల్, డాక్టర్ శంకర్, కిరణ్‌కుమార్, కెప్టెన్ మనోహర్, సురేందర్, రవి, అనిల్, నరేష్, కార్యదర్శులుగా నరేష్, శ్రావణ కుమార్, రాములు, సురేందర్, కిరణ్, సునిల్‌కుమార్, రాజేందర్, బాలు, పూల్‌సింగ్, విజయ్, సహదేవ్, సంతోష్, సునిల్, సుమన్, శ్రీను, మోహన్, రమణలతో పాటు జూనియర్ ఆడిటర్స్, కార్యవర్గ సభ్యులుగా మరో తొమ్మిది మందిని ఎన్నుకున్నట్లు కమిటి ప్రతినిధులు ప్రకటించారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామంలోని ఒకరి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్స్ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసారు. అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లయ్స్ డిటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. పొనుగోడు గ్రామంలోని బానోతు చంద్రు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఆర్ఐ మల్లయ్య తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని అదే గ్రామంలోని డీఆర్‌డిపోలో అప్పగించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నట్లు తెలిపారు.



## గూడూరులో అంబేడ్కర్ వర్ధంతి

*గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మంగళవారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు.




ఈమేరకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ అందించిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సంపత్‌రావు, మండల కార్యదర్శి నూకల సురేందర్, టిఎంఎం జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్, ఒగ్గుల విజయ్, ఎల్లయ్య, భరత నాయక్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామిలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మట్టెవాడ ఆశ్రమోన్నత పాఠశాలలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించారు.

## విగ్రహాల ప్రతిష్టోత్సవంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రంలో నూతనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధ్వజస్థంభ



ప్రతిష్టాపనోత్సవ వేడుకలకు కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ పాల్గొని దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, స్థానిక కాంగ్రెస్‌నాయకులు కొమ్ము వెంకన్న, ఎలగబోయిన వెంకన్నల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొన్న బలరాంనాయక్‌ను ఆయా కుటుంబాల వారు నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు దస్రునాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, బండారు దయాకర్, తండ వెంకటేశ్వర్లు, మాసాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎంపిపి నివాసంలో అంబేడ్కర్ వర్ధంతి

*గంగారం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు నివాసగృహంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతున్నదన్నారు. రిజర్వేషన్లు ఆయన పుణ్యమే అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, మురళి, ధనసరి సారయ్య, రామస్వామి, కృష్ణస్వామి, సాంబయ్య, రక్షిత్, సురేష్ పాల్గొన్నారు.






## అంబేడ్కర్ చలువతోనే అభివృద్ధి

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చలువతోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, స్వయం పాలనతో స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్ అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం



మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అశోక్‌స్టాలిన్‌ను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సర్పంచ్ భట్టు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పొలెపాక నాగరాజు, మందుల కృష్ణమూర్తి, అంబటి మహేందర్‌రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక వివేకవర్ధిని హైస్కూల్‌లో కూడా కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

*కేసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోగా ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని మహమూద్‌పట్నం సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అన్నారం షరీఫ్‌కు చెందిన ఎస్‌కె జానీ మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలోని మహమూద్‌పట్నం సమీపంలో అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో జానీ తలకు తీవ్రగాయాలు కాగా వెంటనే అతనిని చికిత్సకై మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే అరూరి

*పర్వతగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు,వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.పర్వతగిరి మండలం మంత్య తండా, బూరుగుమల్ల, చింతనెక్కొండ, బట్టు తండా గ్రామాలలో 7 కోటి 86 లక్షలతో చేపట్టిన స్మశాన వాటిక, డంపింగ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం, ఆర్ అండ్ బీ రోడ్డు, మహిళా సంఘం కమ్యూనిటీ హాల్ మరియు సిసి రోడ్లు వంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు.అనంతరం బూర్గుమల్ల, చింతనెక్కొండ గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వమేనని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు.రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్స్, వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్రం కుట్రలు

### రాజ్యాంగ వ్యతిరేక బిజెపిపై ఉద్యమించాలి

### అంబేద్కర్ స్ఫూర్తితో అత్యధికంగా పనిచేస్తోంది సీఎం కేసీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి హన్మకొండ



అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో అంబేద్కర్ స్ఫూర్తిని ముఖ్యమంత్రి కేసీఆర్ పాటిస్తున్నట్లు, రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్లు మరెవరూ చేయడం లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భహుమేథావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ, అంబేద్కర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి, మంత్రి నివాళులు అర్పించారు. భారతదేశానికి ,ప్రపంచానికి ఆయన నిదర్శనం అన్నారు. బాబ సాహెబ్ అంబేద్కర్ ఒక దళిత వర్గానికే కాదు సమాజంలోని అందరికీ చెందినవారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ముఖ్యమంత్రి, మేము మంత్రులుగా, మిగిలిన వారు నాయకులుగా ఉన్నారు. పేద ప్రజలను కాపాడుకునే వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, కలెక్టర్ గోపి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ ప్రావీణ్య, ప్రవీణ్, సందీప్, శ్రీరాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మరియు సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు తోడ్పాటునందించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లాలోని హనుమకొండ టీబీ యూనిట్‌లో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 10 మంది క్షయ వ్యాదిగ్రస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ దాతల సహకారంతో పౌష్టికాహారం కిట్లను సమకూర్చగా డీఎంహెచ్‌వో డా.సాంబశివరావు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.హిమబిందు డా.ప్రదీప్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటి డా. విజచ్ చంద్రా రెడ్డి, హనుమకొడ జిల్లా చైర్మన్ స్టేట్ ఎంసి శ్రీనివాస్ పంపిణి చేశారు. రోగులకు ఫుడ్ కిట్స్ అందించేందుకు చొవర చూపిన రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధులను డీఎంహెచ్‌వో డా.సాంబశివారావు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.హిమబిందును అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి కార్య నిర్వాహక సభ్యులు, ఉద్యోగులు, జిల్లా టీబీ కోఆరినేటర్ కిరణ్‌కుమార్, హనుమకొండ టీయూ టీబీ సూపర్‌వైజర్, విజయకుమార్, జనార్ధన్ ఉన్నారు.

## కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు



### - వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు బృందాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి హరీష్ రావు ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం హైద్రాబాద్ నుండి మంత్రి హరీష్ రావు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో 5 శాతం అదనంగా కంటి వెలుగు బృందాలను సిద్ధం చేసుకోవాలని, అవసరమైన సమయంలో ప్రత్యామ్నాయ బృందాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వైద్యాధికారులు అంబరీష, ఉమ, కెవి రాజు, మంగమ్మ, కృషార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**7న ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట**

**8న తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం**

**9న వాజేడు, వెంకటాపురం మండలాలు ప్రదర్శన తిలకించవచ్చు**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, డిఎస్ఓ జయదేవ్**

ములుగు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :



జిల్లా స్థాయి సైన్స్, గణిత మరియు పర్యావరణ ఎగ్జిబి షన్ ఇన్స్‌పైర్ 2022 ప్రదర్శనలు ఈ నెల 7,8,9 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. ములుగు మండలంలోని జీవంతరావుపల్లి లోని ఆదర్శ పాఠశాలలో జరిగిన సన్నాహక సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ ప్రదర్శనకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని యాజమాన్యం పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రధాన అంశం టెక్నాలజీ, బొమ్మలు, ఉప అంశాలు ఇన్ఫర్మేషన్, కమ్యూనిటీ టెక్నాలజీ లో పురోగతి, ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, ఆరోగ్యం, పరిశుభ్రత , రవాణ, అవిష్కరణ, పర్యావరణ ఆందోళలు, ప్రస్తు ఆవిష్కరణతో చారిత్రక అభివృద్ధి మనకోసం గణిత అంశాలు ఒటాయని తెలిపారు. పూర్తి వివరాలకు కార్యక్రమం సమన్వయ కర్త జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ 9912342270 నెంబరులో సంప్రదించాలని కోరారు. ప్రదర్శనలకు పాఠశాలలో అన్ని రకాల ఏరా ్పటు చేసినట్లు తెలిపారు. మూడు రోజులు రాత్రి బసచేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా వ్యక్తిగత బెడ్ షీట్స్ తెచ్చుకోవాలని సూచించారు. ప్రదర్శనలను తిలకించాలని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడానకి వచ్చే విద్యార్థుల రవాణ సౌకర్యం కోసం ములుగు బస్ స్టాండ్ నుండి జీవంతరావుపల్లి ఆదర్శ పాఠశాల వరకు ప్రైవేటు పాఠశాలల బస్సులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల బస్సులు అందుబాటులో ఉంటాయని వాటి వివరాల కోసం పీఈటి నాగేందర్‌ని 9849467078 ఫోన్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రమాదేవి, రాజు, డిసిఈబి కార్యదర్శి ఎన్నం విజయమ్మ, స్థానిక ఎంఈఓలు శ్రీనివాసులు, రాజేశ్, దివాకర్, సురేందర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ట్రస్మా ములుగు జిల్లా అధ్యక్షులు పోశాల వీరమల్లు, ప్రధానకార్యదర్శి కందాల రమేష్, సురేందర్, ఆఫీస్ వివిధ కమిటీల కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## పల్లెప్రకృతివనం తనిఖీచేసిన అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

లింగాలఘణపురం, డిసెంబరు 6 ప్రభాతవార్త :



లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో పల్లెప్రకృతి వనం, నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషనన, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్‌లను మంగళవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఎఎస్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా గ్రామస్థాయిలో అందరు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఇంకా మిగిలిపోయిన పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈసందర్భంగా నర్సరీలో పండ్లమొక్కలు, పూలమొక్కలు వేపుగా పెంచడాన్ని అదనపు కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. రోడ్ల వెంబడి ఎండిపోయిన మొక్కలస్థానంలో వెంటనే కొత్తమొక్కలు నాటాలని వాటి సంరక్షణ బాధ్యత పూర్తిగా వానరక్షకులు, గ్రామపంచాయతీ సిబ్బంది చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో ఇంటిపన్నులు, నల్లాపన్నులు వందశాతం వసూలుచేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, ఎంపీడీవో సీతారాం, ఎంపీవో మల్లికార్జున్, సర్పంచ్ చిట్ల స్వరూపరాణి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

### - జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాధులు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించాలని, ప్రతి వారం విద్యార్థులకు అవసరాన్ని బట్టి చికిత్స అందించాలని, ఎవరికైనా జలుబు, దగ్గు ఉన్నట్లయితే ప్రత్యేక గదిని ఏర్పాటుచేసి అందులో ఉంచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అంబరీష, కెవి రాజు, మంగమ్మ, కృష్ణార్జున్, వార్డెన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగు నింపేందుకే దళిత బంధు

### ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

ములుగు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :



దళితుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ దళిత బందు ప్రవేశపెట్టారని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ఆయన దళిత బందు విషయంలో జరిగిన అవకతవకల గురించి మీడియాతో ఫోన్‌లో మాట్లాడారు. దళిత బందు పార్టీలకతీతంగా ప్రవేశపెట్టబడిందని కాంగ్రేస్ పార్టీ వారు పార్టీ ఫండ్ పేరుతో దళితుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున న్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇంటెలిజెన్స్ ద్వారా పూర్తి సమాచారం ప్రభుత్వానికి చేరిందని, ఈ విధంగా దళిత బందును అపహాస్యంపాలు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడిన ఏ పార్టీ వారినైనా ఉపేక్షేంచేది లేదని, అటువంటి దళారుల సమాచారాన్ని పార్టీ శ్రేణులు సేకరించి తనకు అందజేయాలని, ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. విడతల వారీగా కాంగ్రేస్ పార్టీ వారు వసూళ్ల పర్వం కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. పేరు నమోదు కార్యక్రమం నుండి ఇడి ఆఫీసు నుండి కాల్ వచ్చేంత వరకు ఈ లోపే మొత్తం మాట్లాడుకున్న నగదును అప్పజెప్పే విధంగా దళారులు వ్యవహరిస్తున్న విషయం పరిగణలో ఉందని అన్నారు. విడతల వారిగా దళిత బందు లిస్టులో నమోదు ప్రతి లబ్దిదారుని నుండి కాంగ్రేస్ పార్టీ వారు పేరు నమోదు కార్యక్రమంలో మొదట రూ. 20 వేల నుండి రూ. 2 లక్షల వరకు ముక్కు పిండి వసూలు చేసిన సంఘటనలు కూడా తన దృష్టికి